# ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే హరితహారం లక్ష్యం



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం20, జూన్, 2023 16 పేజీలు

2 లో..



# దంచికొడుతున్న ఎండలు

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ఎప్పుడెప్పుడా అని తొలకరి వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. విత్తనాలు పెట్టేందుకు రైతులు దుక్కిదున్ని సిద్ధం చేసుకున్నారు. ఓవైపు ఇంకా ఎండలు దంచి కొడుతున్నాయి. వరుణుడి కరుణ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండు వారాలు దాటినా తొలకరి వాన పలకరించక పోవడంతో వేసవి తాపానికి ప్రజలు అల్లాడి పోతున్నారు. ఇప్పటి వరకు ఒక్క చినుకు కూడా రాలకపోవడంతో రైతులు దిక్కులు చూస్తున్నారు.

తొలకరి వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపు...

విత్తనాలు పెట్టేందుకు దుక్కిదున్నిన వైనం

వరుణుడి కరుణ లేకపోవడంతో రైతన్నల ఆందోళన

2 లో..



## తాడిచర్లలో గుప్తనిధుల కలకలం!

జేసిబితో జోరుగా తవ్వకాలు..

పురాతన ఆలయాలు, గుట్టలే లక్ష్యంగా తవ్వకాలు




# రైతులకు కుచ్చుటోపి

**ధాన్యం డబ్బులతో ఉడాయించిన వ్యాపారి**

**లబోదిబోమంటున్న రైతులు**

చెన్నారావుపేట, జూన్ 19, ప్రభాతవార్త

ఓ అడ్తి వ్యాపారి కల్లబొల్లి మాటలతో ధాన్యం కొనుగోలు చేసి తీరా అదే రైతులను మోసం చేయడంతో మండలంలోని ఖాదర్‌పేట రైతులు లబోదిబోమంటున్నారు. నర్సంపేట పట్టణానికి చెందిన ఓ ధాన్యం వ్యాపారి మండలంలో గత కొన్ని సంవత్సరాల పాటు అడ్తివ్యాపారం 16లో..



# దంచికొడుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి..)

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రైతులు ఖరీఫ్ సీజన్‌కై చేనులను దుక్కి దున్నీ వ్యవసాయంకై సిద్ధం చేసుకున్నారు. వర్షాలు పడకపోవడంతో ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. రోహిణి కార్తె ముగిసి మృగశిర కార్తె ప్రారంభం అయ్యింది. కానీ జిల్లాలో 40నుంచి 45డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈఎండల తాకిడికి జనం విలవిలలాడుతున్నారు. ఎండదెబ్బకు కుదేలు అవుతున్నారు. మరి కొంతమంది ఎండదెబ్బతో నేలవాలుతున్నారు. వాతావరణం ఎప్పుడూ చల్లబడుతుందా, ఎప్పుడూ వర్షాలు కురుస్తాయా అని ఎదురుచూస్తున్నారు. ప్రతి ఏటా ఈసమయంలో వర్షాలు పడి రైతులు విత్తనాలు విత్తుకుంటూ వ్యవసాయ పనుల్లో బిజీగా పడిపేవాళ్లు. కానీ ఆపరిస్థితి కనిపించడం లేదు. ఈఖరీఫ్ సీజన్‌లో రైతులు వరితో పాటు పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేయాలని రైతులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు వర్షాలు పడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పత్తి సాగు చేసే రైతులు ఇప్పటికే దుక్కులు దున్నీ, అచ్చు కొట్టి, తొలకరి జల్లులు కురిసిన వెంటనే విత్తనాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

చెరువులు, కుంటలలో నీళ్లు లేక బోసిపోయి కనిపిస్తున్నాయి. ప్రతి ఏటా జూన్ మాసం నుంచే వర్షాలు ప్రారంభమవుతాయి. జూలై, ఆగష్టు మాసాల్లో అత్యధికంగా వర్షాలు కురుస్తాయి. జూన్ మాసంలో కనీసం సాధారణ వర్షపాతం నమోదైతే చాలు రైతులు పంటలను వేస్తారు. భారీ వర్షాలు కురిసే నాటికి పెరిగిన పంటలు దెబ్బతినకుండా ఉంటాయి. వర్షాలు ఆలస్యంగా కురిస్తే పంటలు దిగుబడులు తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఓట్లకోసమేనా మోసపూరిత వాగ్దానాలు

### కాంగ్రెస్ రైతు కూలీలకు ఆర్థిక సహాయం చేస్తుంది

### కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి జూన్19 ప్రభాతవార్త:**

టిఆర్ఎస్ ప్రభుత్వం ఓట్లకోసమే మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. సోమవారం బోల్లోని గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసిన సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న ప్రతి గడపకు కాంగ్రెస్ అనే కార్యక్రమం నిర్వహించిన అనంతరం రాజీవ్ గాంధీ జన్మదినం సంధర్బంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు చేసిన హామీలను నెరవేర్చలేదని వరోసారి ఓట్లు దండుకోడానకి వస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇంధిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని, ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు ఋణమాఫీ చేస్తుందని తెలిపారు. మెట్టు ప్రాంతాలకు ప్రతి గుంటకు నీరు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గుంటకు నీరు అందివ్వ లేదని వాగ్దానాలు చేసి మోసం చేసిన బిఆర్ఎస్‌ను ఓటుతోనే తిప్పి కొట్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అశోక్ ముకర్జీ, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి, మాజీ పిసిసి సభ్యులు చిట్టంపల్లి ఐలయ్య, డబ్బా శంకర్, అదర్ రవి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ పోచంపల్లి రాజిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు నరేందర్ గౌడ్, మండల గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో గుప్తనిధుల కలకలం..?

**మల్హార్‌రావు, జూన్ 19, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలో గుప్తనిధుల తవ్వకాలు కలకల రేపుతోంది. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నిధుల కోసం అన్వేషిస్తున్నట్లుగా తెలుసుస్తోంది. గత మూడు రోజుల క్రితం తాడిచర్లలో కొంతమందికి నిధులు దొరికాయని పుకార్లు పుకార్లుగా చక్కర్లు కొడుతున్నాయి. తమ భూముల్లో భారీగా తవ్వరాలు చేస్తున్నారని పలువురు రైతులు సైతం ఇటీవల కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాయు చేసినట్లుగా తెలుస్తోంది. గుప్తనిధుల అన్వేషణ గత రెండు నెలలుగా జోరుగా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కువగా గుప్తనిధుల కోసం కాపురం, భయన్నగుట్ట, గుట్టలు, ఆలయాల్లో, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సరిహద్దుల్లోని సందరెల్లి పురాతన ఆలయాల్లో, ఇటీవల కొత్తగా మానేరు ఒడ్డున ఉన్న చేను చెలకలల్లో, పురాతన బండరాళ్లపై, ఊర చెరువు పరివాహక ప్రాంతంలో జేసిబితో భారీగా తవ్వకాలు చేపట్టినట్లుగా ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టే వ్యక్తులు ముఖ్యంగా రాత్రి వేళల్లో జేసిబిలతో సైతం తవ్వకాలు చేస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుప్తనిధుల వేటగాళ్లు ఎక్కువగా చిట్యాల, టేకుమట్ల, పెద్దపల్లి జిల్లాలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం నుంచి గుర్తు తెలియని వ్యక్తులు స్థానిక తాడిచర్లకు చెందిన వారితో కలిసి రాత్రి వేళల్లో తవ్వకాలు చేస్తున్నట్లుగా బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుప్తనిధుల తవ్వకాలు చేపట్టిన ప్రదేశాల్లో కోడిగుడ్లు, నిమ్మకాయలు, వెంట్రుకలు తదితర ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గుప్తనిధుల తవ్వకాలు జెఓరుగా సాగుతున్నాయనే సమాచారం అధికారులకు తెలిసిన చోద్యం చూస్తున్నారే తప్పా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుప్తనిధుల కేటుగాళ్లను పట్టుకొని, పురాతన ఆలయాలు, గుట్టలను కాపాడాలని పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.





## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

### వన విహార్లో మార్నింగ్ వాకర్లకు ఎంతో ఉపయోగం

### హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్



**భీమదేవరపల్లి జూన్19 ప్రభాతవార్త:**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమం కాకతీయ వనవిహార్ అర్బన్ పార్క్‌లో అత్యంత ప్రణాలిక బద్ధంగా నిర్వహించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక వనవిహార్‌లో ఫారెస్ట్ అధికారి మయూరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన హరిత హారంలో భాగంగా ముఖ్య అతిధిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంధర్డంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన ఆరోగ్య శైలీ పచ్చధనం తో పాటు మంచి ఆక్షిజన్ అందిస్తుందని అన్నారు. కాకతీయ వన విహార్లోని హరితహారం ఒక రోల్ మాడల్ అని పర్యావరనాం హితానికే తెలంగాణకు హరిత హారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిచైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ అంకిత్ శేంక్వార్, భీమదేవరపల్లి జడ్పిటిసి వంగ రవిందర్, ఎంపిపి రమ, స్థానిక ఎంపిపి మేకల స్వప్న, సోసైటీబ్యాంక్ చైర్మన్ రవిందర్ గౌడ్, వైస్ఎంపిపి తంగెడ నగేశ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు భూర్గులు రామారావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రాజు, ఎంపిడివో టి.సునీత, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**మామునూర్ జూన్19 ప్రభాతవార్త:**

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యాను మున్సిపల్ కమీషనర్ రిజ్వానా భాషాలను వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ షణ్ముఖ రెడ్డి, జోగిరెడ్డి తో పలువురు బిఆర్ఎస్ నాయకుల తో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విలీన గ్రామాల అధికారుల తో చర్చించి సహకారాలు అందివ్వాలని కోరడంతో ప్రభుత్వ అధికారులు సానుకూలంగా స్పందించారని తెలపారు.



## నడికూడలో హరితహారం కార్యక్రమం

**నడికూడ,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నడికూడ మండలంలోని గ్రామాలలో సర్పంచ్‌ల ఆద్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించి చెట్లను నాటారు.నడికూడ మండల కేంద్రంలో సర్పంచ్ ఊర రవిందర్ రావు ఆద్వర్యంలో నిర వ్రహించిన కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య పాల్గొని చెట్లను నాటారు.ఈ సందర్బంగా సర్పంచ్ రవిందర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అటవి శాతాన్ని పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంతో గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలను నాటి వాటిని సంరక్షించడం జరుగుతుందని.ఇందు కోసం ప్రతీ గ్రామానికి ట్రాక్టర్‌ను,నాటిన చెట్లకు నీరు పట్టేందుకు ట్యాంకర్‌ను కూడా అందించడం జరిగింది.దీని వలన పరా ్యవరణాన్ని కాపాడుకోవచ్చున్నారు.ప్రతీ ఒక్కరు ఇందులో బాగస్వామ్యం కావాలని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కేంద్రంలో హరితహారం కార్యక్రమం నిర్వహించి చెట్లను నాటడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాజేంప్రసాద్,ఎంపిటిసి అప్పం చేరాలు,ఏపిఎమ్ రమాదేవి,పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్,ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు,అంగన్వాడి టీచర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న కాంగ్రెస్ తూర్పు శ్రేణులు

### ఎమ్మెల్యే వాఖ్యలను ఖండించిన మడిపల్లి కృష్ణ

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ చౌరస్తా వద్ద జిల్లా మైనార్టీ నాయకులు కొండా దంపతులు వీరాభిమాని సయ్యద్ వసీం ఆధ్వర్యంలో కొండా దంపతుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ లోక్ సభ మాజీ సభ్యులు రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, తూర్పు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో సయ్యద్ వసీం 15 కిలోల భారీ కేక్‌ను కట్ చేయడంతో పాటు ఆటో కార్మికులు, బాటసారులు, యాచకులకు స్వీట్లు పండ్లు, మజ్జిక పంపిణి చేసి కాంగ్రెస్ పార్టీ అలాగే అధినేత రాహుల్‌గాంధీపై అభిమానాన్ని చాటుకొని ఆయన జన్మదినాన్ని ఓ పండుగలా వేడుకలు నిర్వహించారు. అపంతనం మాజీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కృష్ణ, సయ్యద్ వీసం మాట్లాడుతూ మొదట రాహుగాంధీ జన్మదినం సందర్భంగా తూర్పు కాంగ్రెస్ శ్రేణుల తరుపున ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం తూర్పు ఎమ్మెల్యే పత్రికా విలేకరుల సమావేశంలో రాహుల్‌గాంధీపై అలాగే జాతీయ కాంగ్రెస్ పార్టీపై చేసినటువంటి అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బాధ్యత గల ఎమ్మెల్యే హోదాలో ఉండి కాంగ్రెస్ పార్టీపై బురజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని పార్టీ మీటింగ్‌ల పేరుతో కోట్ల రూపాయలు పెట్టి ప్లెక్సీలను పెట్టిన నీవు పేదవాడివి ఎలా అవుతావని ఈ అక్రమార్జున సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందో తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఒక జాతీయ పార్టీని కుక్కలు చింపిన ఇస్తారాకు అని అహంకారపుపూరిత మాటలు మాట్లాడటం అలాగే కాంగ్రెస్ పార్టీని నిందిచే అర్హత నీకు ఏ మాత్రం లేదని ఇలాంటి వాఖ్యలు పునరావృతం అయినట్లయితే తూర్పు నియోజకవర్గంలోని మీ ఇంటిని ముట్టడి చేసి తూర్పు కాంగ్రెస్ శ్రేణుల సత్తా ఎంతో చూపిస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా సమావేశంలో ఎమ్మెల్యే స్థాయిని మరిచి సమాజానికి 4వ స్థంబం అయిన మీడియా విలేకరులపై దాడి చేయడం వారి మీద అనుచిత వాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తూర్పు నాయకులు అందరం తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే మీడియా సోదరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రమేష్, కరుణాకర్, బత్తుల వినోద్, మంతిని సునీత, గిరి పుష్ప, చిట్టిమల్ల శ్రీనివాస్, ముద్దసాని శ్రీనివాస్, ఎండి. అఫ్జల్, ఖలీల్, సంపత్, గౌస్, బెడద వీరన్న, మహమ్మద్, సాజిద్, సుభాష్, బొట్ల సదానందం, బొట్ల ప్రసాద్, ఎండి. అక్తార్, దాసరి రాజేష్, కొండా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి పోలీస్ అధికారికి స్టేషన్ మేనేజ్‌మెంట్ తెలిసుండాలి

**మహబూబాబాద్, జూన్19, ప్రభాతవార్త**

ప్రతి పోలీస్ అధికారికి పూర్తి స్టేషన్ మేనేజ్‌మెంట్ తెలిసుండాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం జిల్లాపరిధిలోని పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించాడు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా విధులు నిర్వహించాలన్నారు. గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి, ఏఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాల గురించి



వివరించాడు. లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా చేదించాలని, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజిని ఉపయోగించాలన్నారు. కోర్టు డ్యూటీ విధులు నిర్వహించే సిబ్బందికి తరచుగా శిక్షణ తరగతులు నిర్వహించాలని, నాన్‌బెయిలబుల్ వారెంట్ త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. సీసీ కెమెరాలు గ్రామానికి రక్ష అని ప్రజలకు రక్షణగా 24గంటలు పనిచేస్తాయని, అమాయకులను చట్టం నుండి రక్షించడానికి ఇవి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిఎస్పి రమణబాబు, తొర్రూరు డిఎస్పి రఘు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి, జూన్ 19, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్‌చేసి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగిందని రాభోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసి కేంద్రంలో అటు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. అభినవ భారత ప్రధాని రాహుల్‌గాంధీ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, మామిండ్ల కొమురెల్లి ఇంద్రారెడ్డి, ఎస్టీ సెల్ మండల అద్యక్షుడు బాల్‌సింగ్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్, నాయకులు, బత్తిని మల్లయ్య, పోగుల కుమారస్వామి, కోల లింగయ్య పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

కాంగ్రెస్ పార్టీ యువ నేత ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు చెన్నారావుపేటలో ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్, సిద్దెన రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు విజేందం గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, చెవ్వ వెంకన్న, వీరయ్య, విరేందర్‌నాద్, తోట రాము, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్క రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నల్లబెల్లి, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ పెండ్యాల సరోజకు రాష్ట్ర ఉత్తమ మల్టీ పర్పస్ వర్కర్‌గా అవార్డును అందించడంతో సోమవారం ఆమెను స్థానిక సర్పంచ్ గూబ తిరుపతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, ఉపసర్పంచ్ మన్మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**నర్సంపేట, జూన్ 19, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కాపు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గంలో ఆరు మండలాలతో పాటు మున్సిపాలిటి పరిధిలో ఎంఆర్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు దామరశెట్టి ఉత్తరయ్య, నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగిశెట్టి ప్రసాద్, మున్సిపాలిటీ కోఆర్డినేటర్ నూకల కృష్ణమూర్తి, నర్సంపేట ఊరల్ కోఆర్డినేటర్ కడారి కుమారస్వామి, కుల పెద్దలు ఎనబోతుల సూర్యప్రకాష్, బండి రమేష్, పంబి చంద్రమౌళి, గందె చంద్రమౌళి, శీలం రమేష్, సంకరనేని వెంకటనారాయణ, గుండం రమేషన, దోనాల శ్రీను, చింతకింది శ్రీను, అపరాధ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో..**

ఖానాపురం మండల కేంద్రంలో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష్మి వెంకటనరయ్సయ్య, ఖానాపురం మాజీ సర్పంచ్ తక్కళ్లపెల్లి రమేష్, రాగంపేట అధ్యక్షులు వెంకన్న, ధర్మారావుపేట బాద్యులు చెంచల కృష్ణ, బుధరావుపేట మాజీ ఎంపిటిసి లింగిడి వెంకటేశ్వర్లు, పసునూరి సోమయ్య, వెంకన్న, సురేష్, లేడీనేని ఎల్లయ్య, మండలంలోని అన్ని గ్రామాల కుల బాధ్యులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ బీసీలకు కుల వృత్తుల్లో భాగంగా ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే పథకాన్ని ఏర్పాటు చేయడంతో ఈ పథకంలో మున్నూరుకాపు కులాన్ని సైతం కలిపి వారికి సైతం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ అందించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ దూలం మంజులకు సోమవారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి కొలగాని రామారావు, జిల్లా కమిటీ సభ్యులు ఆకుల మధు, మండల కోఆర్డినేటర్, రైతు సంఘం అధ్యక్షుడు మేడిపల్లి సుధాకర్, ప్రభాకర్, జంగిలి విజేందర్, ఐతం నాగరాజు, గౌరవ అధ్యక్షుడు ఆకుల సాంబరావు తదితరులు పాల్గొన్నారు.



**నెక్కొండలో..**

నెక్కొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. రాష్ట్రంలో మున్నూరుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల కోసం ప్రతి జిల్లాలో హాస్టల్ వసతి ఏర్పాటు చేసి ఉచిత విద్యకు దోహదపడేవిధంగా ఉండాలని ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షుడు మాదాసు రవికుమార్, యాసం కుమారస్వామి, బొల్లం రాములు, బైరు కుమారస్వామి, సుంకర ప్రసాద్, మెండె కుమారస్వామి, ఎడ్ల సురేందర్, బండారి లక్ష్మణ్‌రావు, రావులపల్లి సంగయ్య, జల్లి బుచ్చయ్య, చింతల పురుషోత్తం గై.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# మండల కార్యాలయ ఆవరణలో హరితహారం



**చిల్పూర్, జూన్ 19 ప్రభాతవార్త :**

మండలంలో కేసీఆర్ ఆదేశాల మేరకు దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సోమవారం సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రెండువందల మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం వల్ల పచ్చదనంతోపాటు సస్యశ్యామలమైన వాతావరణం నెలకొంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో మధుసూదన్‌చారి, ఆర్ఐ శ్రీనివాస్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ అధికారులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు గడువు పెంచాలి

**కొడకండ్ల, జూన్ 19 ప్రభాతవార్త :**

బీసీ కులవృత్తి దారులకు ప్రభుత్వం అందించే లక్షరూపాయల ఆర్థిక సహాయం గడువు ఈనెల 20(మంగళవారం)తో ముగియనుండగా కుల వృత్తిదారులు సర్వర్లు మొరాయిస్తుండడంతో ఆందోళన చెందుతున్నారని మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి దూదిగాని నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గడువును జూలై 20వరకు పెంచి బీసీ కుల వృత్తి దారులు అందరు దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం స్పందించి దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మహముత్తారం, జూన్ 19, ప్రభాతవార్త**

మండలంలోని కొర్లకుంట సమీపంలో సోమవారం సాయంత్రం కలికోట సుష్మ(37) అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు తల్లిగారి ఇంటి వద్ద పొలం ఉండగా వ్యవసాయ పనులు చేసుకొని తన సోదరుడు వేణ/గోపాల్ ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తున్న క్రమంలో కొర్లకుంట గ్రామ సమీపంలోకి చేరుకోగానే బైక్‌పై నుండి బ్యాగ్ జారిపోతుండడంతో అది సర్దే ప్రయత్నం చేస్తున్న క్రమంలో అదుపు తప్పి కిందపడి పోయిందని తెలిపారు. ఈప్రమాదంలో తల వెనుక భాగంలో దెబ్బ తగిలి గాయం అయినట్లు తెలిపారు. చికిత్స నిఇమత్తం భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరి చేయాలి

**నల్లబెల్లి, జూన్ 19, ప్రభాతవార్త**



అర్హత గల నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం అందజేయడంతో పాటు ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని నల్లబెల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దార్ దూలం మంజులకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు కాల్‌నాయక్ మాట్లాడుతూ ఇంటి స్థలం ఉండి కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరి చేయడంతో పాటు దళితబంధు, అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డు మంజూరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇస్తానని ఎన్నికల ముందు హామి ఇచ్చిన ఇప్పటి వరకు అమలు కాకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా రైతుబంధు, రైతుబీమా 70 సంవత్సరాల వరకు రైతులకు పొడగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడియాల వీరాచారి, మనోహర్, గంగరబోయిన లింగయ్య, కట్కూరి సుగుణమ్మ, నానబోయిన ప్రమీళ, రాములు, బుచ్చిరెడ్డి, సారయ్యలో పాటు మండలంలోని వివిధ గ్రామాల గ్రామస్తులు తదితరులు పాల్గొని మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

కాటారం వార్త

# భర్త వేధింపులు తాళలేక ఎన్‌హెచ్ఆర్‌సి సభ్యులతో కలిసి ఎస్‌పికి ఫిర్యాదు

**-న్యాయం చేయాలని**

**నిహారిక వేడుకోలు**

*మల్హర్‌రావు, జూన్ 19, (ప్రభాతవార్త)*



తన భర్త కాపురానికి తీసుకెళ్లకుండా వరకట్న వేధింపులకు గురి చేస్తున్నారని మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన మాచర్ల నిహారిక సోమవారం జిల్లా ఎన్‌హెచ్ఆర్సీ (హ్యూమాన్ రైట్స్ కౌన్సిల్) సభ్యులతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీనివాసులుకు ఫిర్యాదు చేసింది. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెద్దాపూర్ గ్రామానికి చెందిన తాను తాడిచర్ల గ్రామానికి చెందిన మాచర్ల సంతోష్‌తో తనకు 2020సంవత్సరంలో వివాహం జరిగిందని పేర్కొంది. వివాహం చేసుకున్న సంవత్సరం వరకు బాగానే చూసుకున్న సంతోష్ ఏడు నెలలు గర్భిణీ ఉన్న సమయంలో పుట్టింటికి పంపించాడని, అనంతరం బాబు జన్మించిన తర్వాత కాపురానికి తీసుకెళ్లకుండా అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆమె పేర్కొంది. ఈవిషయంపై పంచాయతీలు నిర్వహించి, ఇటీవల కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈసందర్భంగా ఇటీవల ఎన్‌హెచ్ఆర్సీకి సైతం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా సోమవారం జిల్లా ఎస్పి సైతం ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈవిషయంపై హ్యూమాన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా నాయకులు బాధిత మహిళ నిహారికకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని, ఇలాంటి సంఘటనలు జిల్లాలో ఎక్కడా జరిగిన అక్కడ మహిళలకు అన్యాయం జరిగేంత వరకు పూర్తి స్థాయిలో న్యాయ రక్షణ కోసం ఎన్‌హెచ్ఆర్సీ అండగా ఉంటామని తెలిపారు. వారి వెంట ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా అధ్యక్షులు సబావత్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి వంగ కుమార స్వామి, ఉపాధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు తూండ్ల శ్రీనివాస్, మల్హర్ మండల ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ మేడిపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

*కాటారం, జూన్ 19, (ప్రభాతవార్త)*



ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మండలంలోని మేడిపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటారంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*కాటారం, జూన్ 19, (ప్రభాతవార్త)*



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

*మహాముత్తారం, జూన్ 19, (ప్రభాతవార్త)*



ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపులో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం తెలంగాణ ఆదివాసా గిరిజన సంఘం సిఐటియు మహిళా సంఘం హైద్రా డివైఎఫ్ఐ కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, రైతు సంఘం ఉపాధ్యక్షుడు రాధారావు మల్లయ్య, సిఐటియు మండల నాయకులు పోలం రాజశేఖర్, రైతు సంఘం మహాముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గండికామారం జిపిలో బడిబాట

*మహాముత్తారం, జూన్ 19, (ప్రభాతవార్త)*



మండలంలోని గండికామారం గ్రామ పంచాయతీలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో అంగన్‌వాడీలు ఆర్.జయప్రద, ఈ.సరిత, బి.పద్మ, సర్పంచ్ ఎన్.రమ, తల్లులు, పాఠశాల టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు, డబుల్ ఇండ్లు మంజూరు చేయాలి

*మల్హర్‌రావు, జూన్ 19, (ప్రభాతవార్త)*



నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ ఇండ్లు, ఇంటి స్థలాలను అందజే యాలని మండలకేంద్రమైన తాడిచర్లలో తహశీల్దార్ శ్రీనివాస్‌కు మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో గల రుద్రారం, నాచారం గ్రామంలో అనేకమంది నిరుపేదలు ఉన్నారని, ప్రభుత్వ పథకాలకు నోచకోక కనీసం ఉండానికి గూడు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాంటి కడు పేదలకు ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలను, డబుల్ ఇండ్లను మంజూరు చేయించే విధంగా అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాసీల్దార్‌కు వినతిని అందజేశారు. కార్మిక సంఘం సభ్యులు గాజు శ్రీనివాస్, గుడారి అశోక్, నూనేటి తిరుపతి, కాసాని మహేందర్, కాసాని కుమార్ స్వామి, ఉప్పుల శివకుమార్, రమణాచారి, శ్రీనివాస్, రమేష్, సుజాత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరితోత్సవ వేడుకలు

*పలిమెల, జూన్ 19, (ప్రభాతవార్త)*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం పలిమెల గ్రామ పంచాయతీ పరిధిలోని బోడాయిగూడెంలో మెగా ప్లాంటేషన్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సాయిరాం, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఫారెస్ట్ బీట్ అధికారులు శ్రీనివాస్, రమేష్, సీనియర్ మేట్ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*మహాముత్తారం, జూన్ 19, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజనులకు భరోసా బిఎస్‌పి

*కాటారం, జూన్ 19, (ప్రభాతవార్త)*



బీసీలకు 70ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపడమే అంతిమ లక్ష్యమని బిఎస్‌పి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవి కుమార్ అన్నారు. బిఎస్‌పి మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామిల్ల రాకేష్ ఆధ్వర్యంలో సోమవారం కాటారం మండలంలో బిఎస్‌పి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి బిఎస్‌పి పార్టీని ఏనుగు గుర్తును ప్రచారం చేస్తూ, బహుజనులకు రాజ్యాధికారం రావాలనే అంతిమ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు ప్రకటించారు. బిఎస్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతి గడప గడపకు బిఎస్‌పి, ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పిని పంపడమే లక్ష్యంగా ఊరురా బిఎస్‌పి పార్టీని ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి కాటారం మండల ఉపాధ్యక్షుడు మహమ్మద్ మౌలానా, కాటారం సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేష్, దామరకుంట సెక్టార్ అధ్యక్షుడు కొడిపెల్లి సంధన్, మంథని సోషల్ మీడియా ఇంచార్జ్ బొంకూరి అజయ్, మహాలీ కార్మికులు లచ్చయ్య, రవి, తిరుపతి, సంపత్, మొండి, చిన్నయ్య, ఎల్లారి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**-భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం**

**-కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుంది**

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు**

*పలిమెల, జూన్ 19, (ప్రభాతవార్త)*



పలిమెల మండలకేంద్రంలో శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 20మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ వార్డు సభ్యులు తోలేం సత్యం, సీనియర్ నాయకులు శ్రీనివాస్, తోలేం నగేష్, కోరం బాపు, మాంతయ్య, సురేందర్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఈమేరకు పార్టీలో చేరిన వారందరికీ శ్రీనుబాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల వారికి న్యాయం చేకూరుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పలిమెల ఎంపిపి కురుసం బుచ్చక్క, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందెర రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, రామ్మోహన్ రావు, మల్లయ్య, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు సారయ్య, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు తిరుపతి, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హరిత తెలంగాణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**-మంత్రి ఎరబ్రెల్లి దయాకర్ రావు**

*రాయపర్తి, జూన్ 19, ప్రభాతవార్త*

హరిత తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం,సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.సోమవారం మండలంలోని మిలారం గ్రామంలోని బ్యాలెన్సిం గ్ రిజర్వాయర్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి అవతరణ ఉత్సవాలలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితోత్సవంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యలో కలిసి ఆయన పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రాధాన్యత పథకాల్లో తెలంగాణకు హరిహారం ఒకటి.మన వారసులకు,రానున్న ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని,నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది.ఇలా ఆలోచించడంతో పాటు,ఆ ధిశ ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు దక్కుతుందన్నారు.2015-2021 మధ్యరాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85 శాతం పెరిగింది.ఇది 3 లక్షల 36 వేల ఎకరాలకు సమానం.అదే సమయంలో రాష్ట్రంలో పచ్చదనం (గ్రీన్ కవర్) 7.70 శాతం పెరిగిందని మంత్రి వివరించారు.ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273 కోట్ల 33 లక్షల మొక్కలు నాటాము.రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల 864 నర్సరీల ఏర్పాటు చేశాం.హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10 వేల 822 కోట్ల వ్యయం చేశాము.19 వేల 472 పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు(13 వేల 657 ఎకరాల్లో), 2 వేల 11 బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటు(6 వేల 298 ఎకరాల్లో),జరిగింది.రాష్ట్రం అంతటా 1 లక్ష 691 కిలో మీటర్ల మేర రహదారి వనాలు వేశారు.ఇందులో 12 వేల కిలోమీటర్ల బహుళ రహదారి వనాలు ఏర్పాటు అయ్యాయి అని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామని గత 9 సంవత్సరాల కాలంలో సాధించిన హరితహారం ప్రగతిని మనం



గుర్తుంయుకోవాలని అన్నారు.హరితహారం అనేది మన కళ్ళ ముందు కనిసిస్తుందని ప్రతి గ్రామంలో ప్రతి శీధిలో మెయిన్ రోడ్డు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ ప్రకృతి శోభ కనపడే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణం మనం చూడవచ్చునని చెప్పారు.గ్రామ పంచాయతీలో ఉన్న నర్సరీలు పల్లె ప్రకృతి వనాలు, పెద్ద పంచాయతీలు బృహత్ పట్టణ ప్రకృతి వనాలు, పట్టణీలలో పట్టణ ప్రకృతి వనాలు పెంచుకోవడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి వసంత, డిఆర్డివో పిడి సంపత్ రావు, ఎస్ఆర్ఎస్పిడి ఈ కిరణ్ కుమార్, ఎపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, సర్పంచ్ లెతాకుల సమతియాదవ రెడ్డి, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, తాసిల్ధార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీవో జి కిషన్, ఎస్ఆర్ఎస్పిఏఈ బాల దాసు, ఎంపీఓ తుల రామ్మోహన్, మండల నాయకులు గబ్బెట బాబు, ఎలమంచి శ్రీనివాసరెడ్డి, భాషా మండల కో ఆప్షన్ సభ్యులు అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల గొంతుక.. ఆత్మబంధువు డాక్టర్ బి.డి.శర్మ

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :*

కేయూ ఎస్‌డీఎల్‌సీఈ జఫర్ నిజాం సెమినార్ హాల్‌లో ఆదివాసీ విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షులు పునేం సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రొ.ఈసం నారాయణ మాట్లాడుతూ బీడీ శర్మ తన జీవితాన్ని గిరిజన సంక్షేమం, గిరిజన అభివృద్ధికోసం అంకిత చేశారని, ఆదివాసీ ప్రజల వాదం అతని ప్రధాన దృష్టిని, గిరిజన ప్రజల మనుగడకు కీలకసాధనంగా ఐదవ షెడ్యూల్‌ను జాతీయ ఎజెండాలోకి తీసుకరావడంలో ఆయన కీలకపాత్ర పోషించారని, గిరిజనుల స్వయం పరిపాలన భావన, గ్రామ సమాజం తన ఆచారాలు, సంప్రదాయాల ప్రకారం తన వ్యవహారాలను నిర్వహించగల సామర్థ్యాన్ని గుర్తించి, పీఇఎస్‌ఎ చట్టంలో పొందుపర్చడానికి,



అటవీ హక్కుల చట్టం రూప కల్పనలో ప్రధాన సహకారం అందించాడన్నారు. షెడ్యూల్డ్ కులాలు/ షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్‌గా ఎనలేని సేవలు చేశారన్నారు. నార్త్ ఈస్టర్న్ ఇల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా గిరిజన ప్రజలు వారి సమస్యల అధ్యయనానికి బిడి.శర్మ కూడా ముఖ్యమైన కృషి చేశారు. పదవీ విరమణ తరువాత ప్రజా ఉద్యమాల వేదికగా భారత్ జన ఆందోళనను స్థాపించి గిరిజన ప్రజల న వ మ న్య ల కో న ం పోరాడుతూ వారి పోరాటాలలో ఒక కార్య కర్తగా పాల్గొన్నారు. అతను నర్మదా బచావో ఆందోళన్‌లో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసం ఆనంద్‌కుమార్, కోరం ఎర్రయ్య, ఇర్ప నవదీప్, మనోహర్, శివకుమార్, వరలక్ష్మీ, రజిత, నరసింహారావు పాల్గొన్నారు.

# నవాబుపేట అంగడిలో సీల్డ్ టెండర్ కం-బహిరంగ వేలం

*లింగాలఘణపురం, జూన్ 19 ప్రభాతవార్త :*

శ్రీకోదండరామస్వామి దేవస్థానం నవాబుపేట వారి అంగడిలో లారీలగడ్డ, పగ్గములు అమ్ముకొను హక్కు 2023-24సంవత్సరానికి గాను సీల్డ్ టెండర్ కం బహిరంగవేలం ఈనెల 24 శనివారం ఉదయం 10గంటలకు కార్యనిర్వహణాధికారి కార్యాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని ట్రస్టు చైర్మన్ బి.సురేష్‌బాబు, కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. టెండర్ షెడ్యూల్ ఫారం ఒక్కంటికి రూ.ఒకవేయి చొప్పున ఈనెల 20నుంచి 23తేదీ వరకు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు దేవాలయ కార్యాలయంలో రశీదుపొంది 24వ తేదీన ఉదయం 9.30గంటలలోపు పూర్తి చేసిన టెండరు షెడ్యూల్ ఫాంను సీల్డ్ టెండర్ బాక్స్‌లో వేయవలను అన్నారు. 24న ఉదయం 10గంటల నుంచి ఒకదాని తరువాత ఒకటి దేవాదాయ శాఖ అధికారులు, పాటదారుల సమక్షంలో సీల్డ్‌టెండర్లు విప్పి హెచ్చుపాట నుంచి బహిరంగ వేలం నిర్వహించబడునని, ఉదయం 10గంటల తదుపరి వచ్చిన సీల్డ్ టెండర్లను స్వీకరించబడవు అని ఈ.ఓ.ఎస్.కె.ఆర్.ఎస్.డి.నవాబుపేట పేరున డీడీ తీయాలని తెలిపారు. డీసీఎం, లారీలు రూ.200, రూ.50వేల రూపంలో టాటాఏస్, త్రిచక్రవాహనములు 100 పగ్గములు(ఒక్కంటికి రూ.30) రూ.50వేలు పాట కాలపరిమితి జూలై 16నుంచి 17వరకు పై వేలంలో పాల్గొను ప్రతి వ్యక్తిపైన పేర్కొనబడిన విధగా ధరావత్‌ను డీడీ రూపంలో చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. పాట అనంతరం హెచ్చు పాటదారుడు పాట సొమ్ములో సగము వంతు సొమ్మునకు పోస్ట్ రేటెడ్ చెక్కులు, ప్రామిసరి నోటు, ఐడెంటిటి ప్రూఫ్ అగ్రిమెంట్ పేపర్ ఇవ్వవలయునని తెలిపారు. వేలంపాట హ్యాండోవర్ అయిన తేదీ నుంచి 90రోజులలో పూర్తిగా చెల్లించవలయునని, లేనిచో ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే తిరిగి వేలం నిర్వహించబడునని తెలిపారు. మిగతా వివరాలకు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించాలని, సీల్డ్ టెండర్ బాక్స్‌లో వేసి అర్హులైన వారు మాత్రమే బహిరంగ వేలంకు అర్హులు, పాట షరతులు పాటకు ముందు చదివి వినిపించబడునని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కుర్రెముల మోహన్, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.




## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 18మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలో సోమవారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 18మంది డిబార్ అయినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి 11మంది, మర్రిపెడ ఆర్‌జెఆర్ ఎం డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, సమతా డిగ్రీ కాలేజీ నుంచి ఒకరు, ఖమ్మం ప్రియదర్శిని డిగ్రీ కాలేజీనుంచి ఒకరు, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీనుంచి ఇద్దరు, చెర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి ఒకరు ఉన్నట్లు వారు తెలిపారు.

## అర్ధశాస్త్ర విభాగం అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :*



కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ యూనివర్శిటీ మహిళా కళాశాల సుబేదారిలో అర్ధశాస్త్ర విభాగం యొక్క నూతన అడ్మిషన్ల కొరకు పోస్టర్ ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినీలకు ఉన్నతమైన విలువలతో నైపుణ్యం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన అందించడంతోపాటు నేటి పోటీ ప్రపంచంలో అర్ధశాస్త్ర విభాగంకు చాలా డిమాండ్ ఉన్నదని, అన్నిరకాల పోటీ పరీక్షలకు అర్ధశాస్త్ర విభాగంలో నుంచి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. డిగ్రీ తరువాత పీజీ కొరకు కేయూ అనుబంధ కళాశాలలో ప్రత్యేకించి మహిళలకు పీజీ స్థాయిలో విద్యను అందించడం కొరకు ఎక్కువ కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ అర్ధశాస్త్ర విభాగం హెడ్ ఆచార్య బి.సురేష్‌లాల్, యూనివర్శిటీ మహిళా కళాశాల సుబేదారి ప్రిన్సిపాల్ డా.బీఎస్ఎల్ సౌజన్య, అర్ధశాస్త్ర విభాగం అధ్యాపకులు డా.ఎడెల్లి రవీందర్, డా.జి.విజయ, డా.జి.కవిత, డా.కె.సంధ్యారాణి, డా.గుగులోత్ కవిత, డా.వావిళ్ల కుమారస్వామి పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**-సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు**

*పర్వతగిరి, జూన్ 19, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దశాబ్ధి వేడుకల్లో భాగంగాసోమవారం తెలంగాణ హరితోత్సవం సందర్భంగా ఏపీఓ సుశీల్, ఎంపీఓ పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో పర్వతగిరి రిజర్వాయర్ మరియు పర్వతాల శివాలయం పార్కింగ్ ప్లేస్‌లో మొక్కలను చింతపట్ల మాలతి సోమేశ్వరరావు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, జీపీ కార్యదర్శి రఘు, టెక్నికల్ అసిస్టెంట్ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, మండల్ తెరాస అధ్యక్షుడు రంగు కుమార్, వార్డ్ సభ్యులు మరియు మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**నర్సంపేట, జూన్ 19, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నర్సంపేట తహసీల్దార్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఏళ్ళ గడిచిన కూడా ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని ఆవేదన



వ్యక్తం చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు అనేక సంవత్సరాలుగా ఇంటి స్థలాలు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తూ అద్దెలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎనిమిదిన్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఇప్పటిరవకు ఒక్కరికి కూడా డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కూడా నిర్మించని పరిస్థితి ఉందని అన్నారు. నర్సంపేట పట్టణంలో డబుల్‌బెడ్రూం ఇండ్లు కడతామని శంకుస్థాపన చేసి భూమిలో ప్రజలకు అవసరాలకు ఉపయోగపడే ఆసుపత్రికి కడుతున్నందుకు సంతోషిస్తున్నామని, కానీ మిగతా మిగిలిపోయినటువంటి భూమిలో డబుల్‌బెడ్‌రూమ్‌లు కట్టించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి అంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు గడ్డమీది బాలకృష్ణ, బుర్రి అంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, బెంబిలి మాలహాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే. అన్వర్, ఎండి.ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలి



**నర్సంపేట, జూన్ 19, ప్రభాతవార్త**

జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమిష్టి కృషితో పనిచేయాలని నియోజకవర్గ ఇంచార్జి శివకోటి యాదవ్ అన్నారు. జనసేన మండల నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన నియోజకవర్గ ఇంచార్జి శివకోటి యాదవ్ నియోజకవర్గంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమిష్టి కృషితో బలంగా పనిచేయాలని, ఏ సమస్య వచ్చిన కార్యకర్తలందరికి అండగా ఉంటా. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. త్వరలో జనంలోకి జనసేన పవనన్న ప్రజా బాట కార్యక్రమం చేపట్టి ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కార్యకర్తలతో మమేకమవుతూ, పార్టీలోకి జాయినింగ్ కార్యక్రమాలో ముందుకు సాగుతా. రానున్న రోజుల్లో నర్సంపేట గడ్డ మీదకి నిజాయితీపరుడైన గొప్ప వ్యక్తం పవన్ కళ్యాణ్ రాకతో నియోజకవర్గంలోని ప్రజలందరికి ఎంతో మేలు జరుగుతంది. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు వంగ మదు, ఓర్సు రాజేందర్, భీముడు, సందీప్‌రెడ్డి, కటకం నాగరాజు, గాండ్ల అరుణ్, సుదగాని ప్రదీప్, బొగ్గుల రవీందర్, రాసమల్ల పవన్ కళ్యాణ్, ఉడుగుల క్రాంతికుమార్, నెల్లుట్ల వినయ్, రోడ్డ శ్రీకాంత్, ఎల్లబోయిన డేవిడ్, గద్దల కిరణ్, మాదారపు కృష్ణ, అందె రంజిత్, కొలువుల కార్తిక్, కోల మౌనిక్, బిరాన్, కొమ్ము రంజిత్, కర్కాల రణదీప్, రవి, వర్మ, యాకాంబ్రం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకం అవుతున్న ఉద్యమకారులు

**నల్లబెల్లి, జూన్ 19, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన ఉద్యమకారులు ఏకం అవుతున్నారని తెలంగాణ ఉద్యమకారుల ఆకలి కేకల ఫోరం మండల కన్వీనర్ బొట్ల పవన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు కొరకు తమ కుటుంబాలను వదిలి తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యావత్ తెలంగాణ సమాజంతో పాటు ఉద్యమకారుల జీవితాల్లో వెలుగులు విరజిల్లుతాయని ఆశించి ఉద్యమం చేస్తే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్లక్ష్యపు వివక్షత చూపుతూ అన్యాయం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రాజకీయంగా సామాజికంగా ఉద్యమకారుల కుటుంబాలను ఆర్థికంగా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులు ఏకం అవుతున్నారని ఇందులో భాగంగానే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాకతీయ యూనివర్సిటి మలి దశ ఉద్యమ కారులు నిన్నటి రోజున హరిత హోటల్‌లో సమావేశం నిర్వహించి ఆవేదన వెల్లబుచ్చుతూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రం సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదో సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన దశాబ్ధి ఉత్సవాల్లో



ఉద్యమకారుల ప్రస్థావన లేకపోవడం తెలంగాణ సమాజాన్ని కించపరచడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఉద్యమ కారులకు ఆర్థిక చేయూతను అందించి లేని పక్షంలో ప్రభుత్వ తీరుకు నిరసగా తెలంగాణ ఉద్యమం తీరును మరో ఉద్యమం నిర్వహించడం జరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల రాజు, మామిండ్ల పెద్ద ఐలయ్య, మాలోతు నాంకు, బత్తిని మల్లయ్య, మామిండ్ల చిన్న ఐలయ్య, ఎన్నమల్ల నర్సయ్య, వడ్లూరి సత్యం, పల్లకొండ రవి, నంగునూరి మల్లాచారి, పెద్దబోయిన రవి, కోల లింగయ్య, దామ రవి పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో మొక్కలను పెంచి పర్యావరణాన్ని సంరక్షించాలి : ఎమ్మెల్యే

**నెక్కొండ, జూన్ 19, ప్రభాతవార్త**

ప్రతి ఇంటిలో పిల్లలను పెంచిన మాదిరిగానే మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పాఖాల నర్సంపేట నియోజకవర్గం లోని పాఖాల అభయారణ్యంలో అటవీశాఖా వారు నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ

తెలంగాణకు హరితహారం రాష్ట్రాన్ని ఆకుపచ్చని మణిహారం ముఖ్యమంత్రి సంకల్పం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంమైందన్నారు. ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా సీఎం కేసిఆర్ చేపట్టిన



హరితహారం కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నం తెలంగాణ హరితహారం నేడు దేశానికి ఒక రోల్ మాడల్. హరితహారం తత్ఫలితంగా 7.70 శాతం పెరిగిన గ్రీన్ కవరేజ్. గత తొమ్మిదేళ్ళుగా ప్రతీ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో అత్యధికంగా మొక్కలు నాటించి మూడు సార్లు హరితమిత్ర అవార్డును అందుకున్న వ్యక్తిగా ఎంతో గర్విస్తున్మాన్నారు. మొక్కలను పెంచి మానవాళి మనుగడ కొరకు ఎంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నాగభూషణం, ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ సంపత్‌రావు, అన్ని మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్ అటవీ, రెవిన్యూ శాఖల అధికారులు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పోడు భూమి సాగు దారులు పట్టణ మహిళా సమాఖ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమకారులపై మేదావులపై పెట్టిన యూపీప చట్టాన్ని వెంటనే ఎత్తివేయాలి

**నర్సంపేట, జూన్ 19, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడినటువంటి ప్రజా ఉద్యమకారులపై మేధావి వర్గంపై 2022 ఆగస్టు 9వ తారీఖును తాడువాయి పోలీస్టేషన్లో యూపీప చట్టం క్రింద 152 మందిపై కేసు నమోదు చేయడం బంగారు తెలంగాణలో తెలంగాణ కోసం పోరాడిన ప్రజా ఉద్యమకారులకు ప్రొఫేసర్లకు రాష్ట్ర ప్రబుత్వం ఇచ్చిన బహుమానం ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. ఈ 152 మందిపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో గత రెండు సంవత్సరాల క్రితం కరోనా కాటుకు బలైనటువంటి వాళ్ల పేర్లు ఉండటం పోలీసులు అత్యుత్సాహానికి నిదర్శనమని దదొర చెప్పినట్లుగా వింటూ దొరకి బంటులుగా ఉంటున్నటువంటి రాజ్యానికి ఎవదరు ద్రోహం చేస్తున్నారో తెలియని స్థితిలో ఉన్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 148 మందిపైన పెట్టిణ తాడ్వాయి కుట్ర కేసును వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకులీ సంఘం జిల్లా నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి బోగా సారంగపాణి, పివైఎల్ జిల్లా ప్రధానకార్యదర్శి దాసరి సురేష్, జిల్లా నాయకులు బొమ్మెర బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ పులక ఎల్లక్క, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు భీమగాని మల్లన్న, చిన్నాల మల్లేష్, దండుగుల సంపత్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**చెన్నారావుపేట, జూన్ 19, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పాతముగ్ధుంపురం గ్రామ సర్పంచ్ శంకరి లావణ్య- సాంబయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఆలయం సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మానవాళి మనుగడ ప్రకృతిపైనే ఆధారపడి ఉందన్నారు. ఇలాంటి ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంషోద్దిన్, కోఆప్షన్ సభ్యులు ననుమాస కర్ణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజు, మునిగాల స్వప్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రీషన్స్ తీసుకుంటే శిశు మరణాలు తగ్గించవచ్చు

**దుగ్గొండి, జూన్ 19, ప్రభాతవార్త**



గర్భిణీ స్త్రీలు న్యూటీషన్ తీసుకుంటే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు న్యూట్రీషన్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు న్యూట్రీషియన్స్ తీసుకుంటే పోషక విలువలు అందుతాయన్నారు. తల్లికి రక్తహీనతను నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదగిరి సుధాయర్, ఎంపిటిసి మోర్తాల రాజు, డాక్టర్ కిరణ్‌రాజ్, హెచ్‌ఈవో సాంబయ్య, సిహెచ్‌వి వాణి, స్టాఫ్ నర్సు సబిత, రవీందర్, ఏఎన్‌ఎంలు సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు సునిత, సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఏం ఘనకార్యం చేశారని దశాబ్ది ఉత్సవాలు

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**




**వెంకటాపూర్, జూన్ 19, ప్రభాతవార్త :** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతన్నలు మిగిలిన ధాన్యం విక్రయించినా డబ్బులు రాక గోస పడుతుంటే దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. మండలంలోని పాలంపేట గ్రామంలో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయించినా ఇంత వరకు డబ్బులు ఖాతాల్లో జమకాలేదని ఆయన తెలిపారు. ధాన్యం విక్రయించిన 72 గంటల్లో ఖాతాల్లో నగదు జమ అవుతుందని ప్రభుత్వం చెబుతుందని, అందులో వాస్తవం లేదని ఆయన విమర్శించారు. ధాన్యం విక్రయించి నెల రోజులు దాటినా డబ్బులు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ పరిస్థితిలో రైతులు తిరిగి ఖరీఫ్‌లో అప్పులు చేయాల్సిందేనని తెలిపారు. బీసీ కులస్థులకు లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి కొన్ని కులాలకు మాత్రమే పరిమితం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేడని, దరఖాస్తు గడువు పెంచాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వంను త్వరలో గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. బిజెపి పాలనలోనే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని జవహర్ లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, జిల్లా కార్యదర్శి కొత్త వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు పత్తి నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకుడు ఓదెల రాజేందర్, బూత్ లెవల్ అధ్యక్షులు మోత్కూరు బిక్షపతి, నాయకులు ఓదెల అనిల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగదీశన్నకు నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



**ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :** ములుగు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీశ్వర్ తొమ్మిదవ రోజు కార్యక్రమాన్ని జిల్లాలోని మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగదీశన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో క్రియాశీలకంగా పనిచేస్తామని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని అందరికి అందేలా కృషి చేసిన జగదీశన్న మృతి అందరికి తీరని లోటని వారు పేర్కొన్నారు. త్వరలో రాబోయే ఎన్నికల్లో ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి ఆయనకు ఘనమైన నివాళులర్పిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్, మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, గోవిందరావుపేట మండల అధ్యక్షులు సాయిబాబా, తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, కొత్తగూడ మండల అధ్యక్షులు కొమ్మునబోయిన వేణు, గంగారం మండల అధ్యక్షులు ఇర్ప సూరయ్య, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, వాజేడు మండల అధ్యక్షులు గంప రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో తల్లీ నా వెలిశాల గోడ పత్రిక ఆవిష్కరణ

**25న వెలిశాలలో 20 ఏళ్ల సభ**

**సభకు స్వచ్ఛందంగా తరలి రావాలి**

**కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న**



**ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో చారిత్రాత్మక గ్రామమైన వెలిశాల జీవన విధానం, ఉద్యమ నేపథ్యం, ఆనాటి పరిస్థితులపై ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ రచించిన తల్లీ నా వెలిశాల అనే పాట రెండు దశాబ్దాలు నిండిన సందర్భంగా ప్రజల పాటకు పట్టాభిషేకం 20 ఏళ్ల సభ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టడం జరిగింది. మిట్టపల్లి మిత్రమండలి మరియు గండ్ర దంపతుల ఆధ్వర్యంలో ఈ నెల 25 న సాయంత్రం 5 గంటలకు భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ చారిత్రక కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి కవులు, కళాకారులు, విద్యార్థి ఉద్యమకారులు, వివిధ సంఘాల నాయకులు, కళాభిమానులు అందరు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు ముంజాల బిక్షపతి గౌడ్, కళాకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న, ఎండీ. రహీమొద్దీన్, రాగుల శంకర్, అమ్మపాట తిరుపతి, మంగపేట లక్ష్మణ్, రేల కుమార్, పారునందుల ఈశ్వర్ ప్రసాద్, మోతె రమేష్ లు పాల్గొన్నారు.

# ఆటలతో మానసికోల్లాసం : ఎస్పీ గౌస్ ఆలం



**ములుగ, జూన్ 19, ప్రభాతవార్త :** ఆటలతో మానసికోల్లాసం తో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ అన్నారు. ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ అధికారులకు స్పోర్ట్స్ మీట్ జరిగింది. సబ్ డివిజన్ల వారీగా టీం లు విభజించడం జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, స్పోర్ట్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి అశోక్ కుమార్, ఏఎస్పీ సంకీర్తన్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగులో వంట కార్మికుల ధర్నా

**అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం**

**వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్**



**ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజనం కార్మికులు ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు, డీఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికులకు పెంచిన వేతనం రూ. 3 వేలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ ఉన్నా గుడ్ల 9 నెలల బిల్లుల చెల్లించాలని తెలిపారు. కూరగాయలు, గ్యాస్ సిలిండర్లు, వంట పాత్రలు సరఫరా చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 54 వేల మంది వంట కార్మికులు సమరశీల ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంట కార్మిక నాయకులు గున్నాల రాజకుమారి, జనగాం శోభ, పొరెడ్డి ప్రమీల, సమ్మక్క, ఫర్వీనా, శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య, నాయకులు ముత్యాల రాజు, తిరుమల, లక్ష్మీ, రాధ, రాజేశ్వరి, పోషమ్మ, రమ, సుశీల, రమణ, 9 మండలాల కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఏటూర్‌నాగారం, జూన్ 19, ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రఘు మాట్లాడుతూ పేద ప్రజల కష్ట సుఖాలను తెలుసుకునేందుకు దేశ ఐఖ్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన ధైర్యశీలి నిస్వార్ధ నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా మనమంతా కృషి చేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, టౌన్ అధ్యక్షులు సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, గద్దల నవీన్, రాజబాబు, సర్దార్, రాగూర్, తరుణ్, ప్రవీణ్, మహేశ్, శేఖర్, కిరణ్, హనుమంతు, రంజిత్, రాజు, రవీందర్,, నర్సింగరావు, నాగార్జున, వంశీ, సాయిరాం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో ఘనంగా హరితహారం



**ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ మేడబోయిన అశోక్ ఆధ్వర్యంలో సోమవారం క్రీడాప్రాంగణంలో హరితహారం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మమత, ఏపీఓ సునీత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్, గ్రామ పెద్దలు పోశాల వీరమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రామాచారి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భంగపడ్డ తెలంగాణను బాగు చేసిన మహనీయుడు కేసీఆర్

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, జూన్ 19, ప్రభాతవార్త**

భంగపడ్డ తెలంగాణను బాగు చేసిన మహనీయుడు మన కేసీఆర్ అని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని పెరకవేడు, మహబూబ్‌నగర్, గణేష్ తండ, రాగాన్న గూడెం గ్రామాలు కలిపి పెరకవేడులో అలాగే కాట్రపల్లి, సన్నూర్, బురహన్ పల్లి, వెంకటేశ్వరపల్లి, బాల నాయక్ తండ, గ్రామలు కలిపి కిష్టాపురం క్రాస్ రోడ్‌లోని విఆర్ గార్డెన్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలే బలం,ప్రజలే నా బలగం,సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి అందాయని తెలిపారు. మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలి అన్నారు. గత 15 ఏళ్లలో పసిడి పంటలకు నిలయంగా పాలకుర్తి నియోజకవర్గం మారిందన్నారు. మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి. ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీల కుట్రలను, చిల్లర చేష్టలను తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల నిర్మాణంలో సాగు నీరు పుష్కలంగా అభించి వ్యవసాయ బాగా పంటలు పడుతుండడంతో సీఎం కేసీఆర్ పాలనలో రైతులు రాజుగా మారుతున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటైతే కరెంట్ ఉండదని, దీపాలు పెట్టుకోవాల్సి వస్తుందని హేళన చేసిన పార్టీలు నోరు మూయించేలా 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాకముందు ఏ గ్రామానికి వెళ్లినా కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు, మోటార్లు దర్శనమిచ్చేవని, పంటలు ఎండిపోయేవన్నారు. ఇప్పుడు తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ బాబు, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ కొండూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి పూస మధు, సర్పంచులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, చిన్నాల తార శ్రీ రాజబాబు, మునావత్ సుజాతనరసింహనాయక్, గాదే హేమలత రవీందర్ రెడ్డి, సూదుల దేవేందర్, నల్లమాస సారయ్య, భువనగిరి ఎల్లయ్య, భూక్య జగన్, గూగూలోతు వద్మారవి, గూబ యకయ్య, ఎంపీటీసీలు బండి అనూష రాజబాబు, చికొంద రజిత, భూక్యా గోవింద్ నాయక్, బిజ్జల సంధ్య సోమన్న, వివిధ గ్రామాల నాయకులు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జానెడు జాగ కోసం యుద్ధం

### అక్రమణ భూములను బైటకు తియ్యండి

### ప్రభుత్వ భూములను అక్రమించినవారు ఏమైనా మీబందువులా?

### నీడకోసం గుడిసేవేసినోడు మీకుశత్రువా?

### అదికారుల తీరుపై మండిపడ్డ సిపియం అగ్రనేతలు

**ప్రభాతవార్తప్రతినిది, మహబూబాబాద్**

మానుకోట గుడిసెల గొడవ 5వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఎక్కడ ఉంది ఎవ్వరి అదీనంలో ఉంది అ భూమిని స్వాదీనం చేసుకుంటారా లేదా చెప్పాలని అదికారులను నిలదీశారు సిపియం అగ్రనేతలు. మానుకోట పరిదిలోని 255సర్వేనెంబరులో 227ఎకరాలప్రభుత్వ భూమి ఉండగా ఇందులో కొంతభూమి రియల్ దంధా అదీనంలోకి పోయి వారు రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారు. కాని వారి జోలికి పోని అదికారులు పేదలగుడిసెలను మాత్రం ద్వంసం చేశారు. ఇది ఎట్లా న్యాయం అవుతుందో అదికారులే చెప్పాలి. తాము 5వేల ఎకరాలు ఎవ్వరి ఎవ్వరి అదీనంలో ఉందో అనేవిషయంను అదారాలతో జిల్లాకలెక్టర్‌కు అందచేస్తామని నేతలు అన్నారు. 3నెలలుగా సాగుతున్న గుడిసెల పోరు తీవ్రస్థాయికి చేరడం అనేకమందిపై కేసులు మహిళలపట్ల దురుసుగా పోలీసులు వ్యవహరించడం వేసినగుడిసెలను కూల్చివెయ్యడంతో ఈ పేదల తరుపున సిపియం నడుము బిగించి గుడిసెవాసులకు మద్దతు రాష్ట్రవ్యాప్తప్రచారం చేపట్టింది. అందులో బాగంగానే అదివారం బస్సుయాత్రను అ పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారాత్ మానుకోటలో ప్రారంబించారు. ఈసందర్బంగా జరిగిన సభలో ఘూటుగా మాట్లాడారు రాష్ట్రప్రభుత్వ తీరుపై మండిపడ్డారుపేదలను విభజించే విదానం సరైందికాదని పేదలు ఎక్కడ ఉన్నా పేదలే వాళ్లకు కావాల్సింది జానెడు జాగ నిలువనీడ అదేకోరుకేది అదికూడా ఇవ్వక పోగా తప్పుడు ప్రచారం చెయ్యడంపై అగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంకు పేదలపై ప్రేమలేదని ఉన్నోళ్లపక్షమే నని కేవలం ఓట్లకోసం వాగ్దానాలు చెయ్యడం తర్వాత మర్చిపోవడం జరుతుందని పేదలకు డబుల్‌బెడ్ రూంలు కట్టిఇస్తానని చెప్పి ఇవ్వడంలేదని మానుకోటలో కాంగ్రెస్‌పాలనలో 120ఇందిరమ్మఇండ్లుఇవ్వగా బిఅర్ఎస్ ప్రభుత్వం 350డబుల్ బెడ్‌రూంలు కట్టి నేటికి ఎవ్వరి ఇవ్వలేదని కాని ఇదే పట్టణంలో 5వేల ఎకరాలప్రభుత్వ భూమి ఉండగా కేవలం 20ఎకరాలలో పేదలు గుడిసెలు వేస్తే మాత్రం ఎక్కడలేని కోపంకట్టలు తెంచుకుని వచ్చిపేదలపై అమానుషంగా దాడులు చేశారని ఇదే అదికారులు ఇతరులు అక్రమించిన ప్రభుత్వ భూములను ఎందుకు స్వాదీనం చేససుకోవడంలేదు వారిపై ఎందుకు చర్యలు చతీసుకోవడం లేదని ప్రశించారు. దీనిని బట్టె అదికారుల స్వభావం అర్దంచేసుకోచ్చు. డబుల్ బెడ్‌రూంల మాట ఇక మర్చిపోవడమేనని దాని స్థానంలో గతంలో ఇంటికి 5లక్షలు అని చెప్పి ఇప్పుడు 3లక్షలు ఇస్తామని అంటున్నారు చివరికి ఇచ్చేనాటికి లక్ష ఇస్తరోలేదంటే 50వేలకే పరిమితమో అసలు ఇస్తరోలేదో కూడా గ్యారంటిలేదని కేవలం ఓట్లకోసమే గారడి అని వారు అరోపించారు. మానుకోట గుడిసెవాసులకు మద్దతుగా ఈనెల 27వరకు బస్సుయాత్ర అపై సభను కూడా నిర్వహిస్తామని పేదల సొంతింటికల నేరవేరేదాక తమ ఉద్యం అగదని ఈ విషయంలో పాలకులనుండి ఏస్థాయిలో నిర్బందం వచ్చినా ముందుకే పోతామని తెలంగాణసాయుద పోరాటవారసులం నాడు నైజాంకే ఎదురొడ్డి 4వేలమంది అమరులైన ఈ నేలబిడ్డలం ఎంతకైనా తెగించి పోరాడుతం. పేదలకు ఇండ్లు సాదిస్తామం అప్పదాక సాగుతూనే ఉంటుందని పేదలకుమద్దతుగా మేదావులు కదలాలని కోరారు. ఒక వైపు బిఅర్ఎస్‌తో ఎన్నికల పొత్తు ఉంటుందని చెబుతున్న వామపక్షాలు మరోవైపు ఈ ప్రభుత్వం పేదలవ్యతిరేకి అని అందుకేగుడిసెలు వేసుకున్న పేదల ఇండ్లను కూల్చివేసిందని అరోపించారు. చివరికిఈ గుడిసెల పోరు పొత్తును కలుపుతుందో విడగొడుతుందో చూడాలి.



## ప్రజావాణి ధరఖాస్తులు

# త్వరితగతిన పరిష్కరించాలి



మహబూబాబాద్, జూన్19, ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చి ప్రతి ధరఖాస్తును త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాకలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలసి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కురవి మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన కొమ్మరాజుల రాములమ్మ తనకు గ్రామశివారులో గల కొంతభూమిని తన కూతురు వేరే కారణంతో నన్ను మోసం చేసి తనపై కొంత భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని పట్టాపాసుపుస్తకం తీసుకుందని తన కూతురుపై చట్టరిత్య చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన భూక్య శాంతి తనకు 371/2/2లోని 20గుంటల భూమి రికార్డు పరంగా పట్టాల్యాండ్ తనపేరుపై ఉండగా ఎన్ఓసి కొసం ధరఖాస్తు చేసుకోగా గవర్నమెంట్ తనకు ఎన్ఓసి నిరాకరిస్తుందని అందులో ఇదివరకే అన్ని పర్మిషన్‌లతో ఇంటిని నిర్మించుకున్నానని అట్టిభూమిపై ఎన్ఓసి ఇప్పించాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 92ధరఖాస్తులు రాగా వివిధ శాఖల అధికారులకు వాటి పరిష్కారానికై ఆదేశించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం కార్యక్రమానికి

# అధిక ప్రాధాన్యత ఇవ్వాలి





**మహబూబాబాద్, జూన్19, ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన హరితహారం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం రాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, సహాయ కలెక్టర్ పింకేష్‌కుమార్, అధనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డీఎఫ్ఓ రవికిరణ్, ఎస్పి శరత్‌చంద్రపవార్‌లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా మదర్‌థెరిస్సా సెంటర్‌నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మొక్కలు నాటి హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొక్కల ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. హరితహారం కార్యక్రమం విశిష్టత ఇతర దేశాలు గౌరవించినంతగా మనదేశంలో లేదని అందుకే పర్యావరణ సమతూల్యత లేకపోవడం వాతావరణం ప్రభావం చూపుతుందని అన్నారు. కెనడాలో ఒక్క వ్యక్తిపై 9వేల మొక్కలు ఉంటాయని, అలాగే రష్యాలో కూడా 4500మొక్కలు ఉంటాయని మనదేశంలో మాత్రం ప్రతి వ్యక్తిపై కేవలం 28చెట్లు మాత్రమే ఉన్నాయన్నారు. హరితహారం విశిష్టతను ప్రతి ఒక్కరు గుర్తిస్తూ మొక్కలు గురించి ఆలోచన చేస్తూ ప్రతి ఇంటికి ఆరు మొక్కలను నాటింపచేయాలన్నారు. 30శాతం అడవులు ఉండాల్సి ఉండగా 23శాతం మాత్రమే ఉందని తద్వారా సకాలంలో వర్షాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రతి ఇంటిలో మామిడి, జామ, నిమ్మ వంటి మొక్కలే కాకుండా పూలమొక్కలను కూడా నాటుకోవాలన్నారు. ప్లాస్టిక్ వలన సముద్ర జీవులు చనిపోతున్నాయని, సెలఫోన్‌ల వలన రెడియేషన్ ప్రభావం చూపుతుందని ఇట్టి విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అనంతరం హరితహారంపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ ప్రశాంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి, జెడ్పిటిసి ప్రయాంక, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఫరీద్, జిల్లా అధికారులు, అటవీశాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో... చెట్టు నీడలో....



**గంగారం, జూన్ 19, ప్రభాతవార్త**

భానుడి ప్రతాపానికి మూగజీవాలు తల్లడిల్లుతున్నాయి. మండుతున్న ఎండలకు తోడు వడగాడ్పుల ప్రభావం ఎక్కువగా ఉండడంతో వేడి వాతావరణం భరించలేకుండా ఉంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎర్రటెండలో మేత కోసం వెళ్లే మూగ జీవాలు నీడ కోసం, నీళ్ల కోసం వెతుక్కుంటున్నాయి. ఊరి బయట వ్యవసాయభూములు, బహిరంగ ప్రదేశాల్లో మేతకోసం వెళుతున్న పశువులు మధ్యాహ్నం వేళ ఎండి వేడిమి తట్టుకోలేక ఎక్కడ నీడ దొరికితే అక్కడికి చేరుతున్నాయి. ఉదయం 10 గంటలకే తట్టుకోలేని ఎండ మండిపోతుండడంతో మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామ శివారులోని ఓ పెద్ద చెట్టు నీడన పశువులన్నీ చేరి సేద తీరుతున్న దృశ్యం 'ప్రభాతవార్త' కంట పడింది. వేసవి తాపం ఏ విధంగా ఉందో ఈ దృశ్యం చూస్తే తెలిసిపోతుంది.

# సమస్యల వలయంలో 17వ డివిజన్

## డివిజన్ ప్రజలు ఉన్నది ఓట్లకోసమేనా.. కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు



**మామునూర్ జూన్19 ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్‌లోని 17వ డివిజన్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఓట్ల వేయించుకుని గద్దెనెక్కాక ధనార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తూ ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తున్నారు. ఏ కాలానికి అనుకూలంగా ఆ గొడుగు పడుతూ కాలం వెల్లదీస్తున్నారే తప్పా ప్రజలను పట్టించుకునే నాథుడే లేడని డివిజన్ వాసులు వాపోతున్నారు. విలీన గ్రామాలైన బొల్లికుంట, వసంతపూర్, గాడిపెల్లి, దూపకుంట, ఆధర్శ కాలని ఎస్సీ కాలనీలు గ్రేటర్‌లో కలిసాయని ప్రజల సంతోషం మూన్నాల్ల ముచ్చటగానే మారింది. గ్రేటర్ వరంగల్‌లో తమ గ్రామాలు కలవడంతో తమకు కష్టాలు తీరుతాయని అనుకుంటే కరెంటు బిల్లులు ఇంటి పన్ను ఇతరత్ర పన్నులు పెరగడంతో కష్టాలు అధికంగా అయ్యాయని అబివృద్ధి మాత్రం నోచుకోలేక పోయామని అంటున్నారు. గతంలోనే భాగుండేదని నిత్యం కరెంటు, నీటి సౌకర్యం అనుకూలంగా ఉండేదని కానీ ఇప్పుడు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నట్టు తెలిపారు.

**కనీస సౌకర్యాలు కరువు:**
ఎండాలం బానుడు తీవ్ర రూపం దాల్చి అధిక ఉష్ణోగ్రతతో అతులా కుతులం చేస్తుంటే మిషన్ భగీరథ పేరుతో వారానికి ఒకరోజు కూడా మంచినీల్లు రావడం లేదని గ్రామస్థులు అవేధన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ నుండి మంచినీరు త్రాగడానికి కొనుక్కోవాల్సి వస్తుందని రోడ్లు డ్రైనేజీలు అలాగే ఉన్నాయని ఓట్లకోసం మాత్రమే ప్రజలు గుర్తుకు వస్తారని అటు తర్వాత నాయకులు ముఖం చాటేస్తున్నారని అంటున్నారు. రోడ్ల గుంతలు కొన్ని ఏండ్లుగా అలాగే ఉన్నాయని రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలపై వచ్చేక్రమంలో ఏన్నాసార్లు ప్రమాదాలు జరిగాయని అన్నారు. ఎన్ని సార్లు స్థానికి కార్పోరేటర్ ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు.

**విలీన గ్రామాల కష్టాలు:**
విలీన గ్రామాలైన గాడిపల్లిలోని హనుమాన్ దేవాలయం వీదిలో గత కొన్ని వారాలుగా మంచి నీళ్ల రావడం లేదని, నూతనంగా రోడ్డు పోస్తామని తవ్వి కంకర పోసి వదిలి వేయడంతో రాకపోకల్లో నరక యాతన పడాల్సి వస్తుందని తెలిపారు. దూపకుంటలో కరెంట్ సమస్య తీవ్ర దూపం దాల్చిందని, తేలికపాటి గాలి దుమారం



చిన్నపాటి వర్షం పడినా గంటల కొద్దీ కరెంట్ కొరత ఏర్పడుతుందని అన్నారు. కుమ్మరి వాడలో కొన్ని వారాలుగా నల్లాలు రావని గతంలో సర్పంచ్ వేసిన బోరింగ్ అందరికి దిక్కు అయ్యిందని, అది కాస్త ఇప్పుడు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పంపును పీకేసి బోరు ఫిటింగ్



చేయించుకుని తన స్వంత ఆస్తిలాగా ధర్జాగా వాడుకుంటున్నాడని ఎవరైనా అడిగితె బిదింపులకు పాల్పడుతున్నాడని చెబుతున్నారు. తక్షణమే సంభందిత అధికారులు ప్రజాప్రతినిధులు డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే రాన్ను




# దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమం

## మొక్కలు నాటిన నగర మేయర్, కమీషనర్, క్రిస్టియన్ పార్కులో ప్లాంటేషన్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా పరిధి 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ షేక్ రిజ్వానా బాషా ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరితహారంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషను మేయర్ కమీషనర్లు తిలకించారు. అనంతరం రిసోర్స్ పర్సన్‌లకు ఆర్‌పి ఇరువురు వివిధ పండ్ల, పూల మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో ఉప మేయర్ రిజ్వానా షమీం, మసూద్, కార్పొరేటర్లు, వస్కుల బాబు, సురేష్,జోషి, బస్వరాజు, కుమారస్వామితో పాటు సిహెచ్‌వో శ్రీనివాసరావు, సిఎంమెచ్‌వో డా.రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిప్యూటి కమీషనర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# విశాఖ వాటర్ ప్లాంట్ మరుగున పడ్డట్లేనా..

## గ్రామప్రజలకు ఏర్పడుతున్న నీటికి సమస్య



**ఎల్కతుర్తి జూన్19 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని విశాఖ వాటర్ ప్లాంట్‌ను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామ ప్రజలు అవసరాల కోసం ఏర్పాటు చేశారు. కొన్ని సంవత్సరాలుగా ప్రజల ధాహార్థిని తీర్చిన విశాఖ వాటర్ ఫ్లాంట్ ప్రస్థత గ్రామ పంచాయితీ నిర్లక్ష కారనంగా మూసివేసే పరిస్థితికి చేరుకుంది. ఆ రోజుల్లో ఇంటికి 200చొప్పున చందా వేసుకుని వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా అప్పటి విశాఖ ట్రస్ట్ యాభైశాతం సహాయం చేసింది. వాటర్ ప్లాంట్ పై వచ్చే ఆదాయం గ్రామ పంచాయితీ అధికారులు ప్రజాప్రతినిధులు చేతులు మార్చి ఇతరత్ర ఖర్చులకు ఉపయోగించడంతో కరెంట్‌బిల్లు, రిపేర్ ఖుర్చులకు లేక పోవడంతో శిధిలావస్థకు గురైందని దానితో పాటు ప్రైవేట్ వాటర్ ఫ్లాంట్‌కు లాభాలు చేకూర్చుడానకి కొందరి పరోక్ష లాభం కారణం అంటున్న ప్రచారం గ్రామాల్లో బలంగానే వినిపిస్తుంది. సంభందిత అదికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వాటర్ ఫ్లాంట్‌రు వెంటనే సర్వీస్ చేయించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరుతున్నారు.

# బిజెపి అక్ష్మన్‌ను కలిసిన కుసుమ సతీష్ బాబు

## ఓబీసీ మోర్చ రాజజీయ మనుగడపై చర్చ



**వరంగల్ జూన్19 ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జీతీయ అధ్యక్షులు కోవ లక్ష్మన్, రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ ను రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు సోమవారం హైదరాబాద్ పార్టీ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిసిల ముఖ్య పాత్రపై రాజకీయంగా బీసిలకు రావాల్సిన రిజర్వేషన్ విషయంలో చర్చించినట్లు తెలిపారు. రాష్టంలో బీసీలు బలంగా అత్యధికంగా ఉన్న నియోజక వర్గాల్లో మెజారిటీ ఉన్న కమ్యూనిటీలకు సముచిత స్థానం కల్పించాలని కోరినట్లు చెప్పారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో బిజెపి ఆదినాయకుల దృష్టికి తీసుకు పోయి చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి నాయకులు చిలువేరు రాజేందర్, తుమ్మ రమేష్, ఊరుగొండ రమేష్, దుస్స శివ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆరోగ్యవరంగా సిఎంఆర్ఎఫ్

## ఎమ్మెల్యే నన్నపునేని



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్‌కు చెందిన వనపర్తి మదుకర్ అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎమ్మెల్యే నన్నపునేని వారికి సీఎం సహాయనిధి ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కును సోమవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదల కోసం తూర్పు నియోజకవర్గంలో 1100 కోట్లతో 24 అంతస్థులతో సకల సదుపాయాలతో మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని అతి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సీఎం కేసిఆర్ మంత్రి కేటిఆర్ మార్గ నిర్ధేశంలో నియోజకవర్గాన్ని బ్రహ్మాండమైన అభివృద్ధి చేస్తున్నామని అత్యవసర సమయాల్లో వైద్యం కోసం ప్రజలు లేబర్ ఆ క్రెడిట్, సీఎం సహాయనిధి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కావటి కవితరాజుయాదవ్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం

**మామునూర్ జూన్19 ప్రభాతవార్త:**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కాజిపేట్ దర్గా పాక్స్ కార్యాలయం ఆవరణలో డి.సి.ఓ నాగేశ్వర్ రావు సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతట కేసిఆర్ యొక్క ఆదేశాలను సారం వర్దన్న పేట ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరూరి రమేష్ సూచనల మేరకు పిఎసిఎస్ లో మొక్క లు నాటడం అనేది సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, వైస్ చైర్మన్ మాదాసు బాబు, డైరెక్టర్లు, రజనీకర్ రెడ్డి, కారానయలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కమలాపూర్ జూన్19 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సోమవారం బస్టాండ్ ప్రాంతంలో కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ మాట్లాడుతూ చత్తీస్‌గడ్ కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుందని అందుకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర పూర్తిస్థాయిలో కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిన ఐలయ్య గౌడ్, సీనియర్ నాయకులు కొండా రమేశ్, కంభంపాటి ప్రసాద్, విష్ణుదాసు, వంశాధర్ రావు, బాలాపూర్ కనకరత్నం, కిన్నెర కృష్ణమూర్తి, రాజు, ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతోనే రామకృష్ణయ్య హత్య..!

**- కేసులో ముత్తిరెడ్డిని ఏ1గా నమోదు చేయాలి**

**- పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కబ్జాలు, భూదాహం వల్లనే నియోజకవర్గంలో భూ సెటిల్మెంట్లు అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను దారుణంగా హత్యచేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళిత వర్గానికి చెందిన రామకృష్ణయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకుల అరాచకాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తుంటే ఓర్వలేక అంతం అందించడం సరైన పద్దతి కాదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని, హత్యలు చేయడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రోద్భలం, సహకారంతోనే రామకృష్ణయ్య హత్య జరిగిందని కొమ్మూరి ఆరోపించారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కబ్జాలు, భూదాహం వల్లనే నియోజకవర్గంలో భూ సెటిల్మెంట్లు అరాచకాలు రోజు రోజుకు పెరిగిపోతున్నా యన్నారు. రామకృష్ణయ్య కుమారుడు ఈ హత్యలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పాత్ర ఉందని ఫిర్యాదు చేస్తే పోలీసులు ఎమ్మెల్యే పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే పోలీస్ ఉన్నతాధికారులు ఫిర్యాదు ఆధారంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని ఏవన్‌గా నమోదుచేసి నిష్పక్షపాత విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే ఈ హత్య జరిగేది కాదన్నారు. జనగామ నియోజకవర్గంలో మండలానికి ఇద్దరు ముగ్గురు ఏజెంట్లను ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి నియమించుకుని వారి ద్వారా భూదందాలు చేస్తూ పచ్చని నియోజకవర్గంలో కక్షలు, కార్పణ్యాలకు ఆజ్యం పోస్తూ ఇప్పటివరకు లేని విషసంస్కృతిని నియోజకవర్గంలో తెచ్చిన ఘనత ముత్తిరెడ్డిదేనన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ప్రస్తుత పోలీస్ కమిషనర్ అంటే ఇప్పుడు ప్రజల్లో ఒక నమ్మకం



ఉంది కాబట్టి రామకృష్ణయ్య హత్యకేసులో ప్రమేయం ఉన్న ముత్తిరెడ్డిని విచారణ చేస్తేనే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. పోలీసులు వారి నిజాయితీని నిరూపించుకోవాలని కోరుతున్నామన్నారు. రామ కృష్ణయ్య కుటుంబానికి న్యాయం జరగకపోతే చట్టపరంగా పోలీసు ఉన్నతాధికారులను కలిసి వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్‌పార్టీ పోరాడుతుందన్నారు.

# రీటైర్డు ఎంపీడీవో రామకృష్ణయ్య హత్యపై సిట్టింగ్‌జడ్జితో న్యాయవిచారణ చేపట్టాలి

**జనగామ, జూన్ 19 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఆర్‌టీఐ కార్యకర్త నల్లరామకృష్ణయ్య దారుణ హత్యను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సోమవారం సీపీఎం జనగామ జిల్లా కమిటీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో అధికారులు పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల పక్షాన ఉండి ఆర్‌టీఐ కార్యకర్తగా సమాచారం సేకరించి పోరాడుతున్న రిటైర్డు ఎంపీడీవో రామకృష్ణయ్యను తన భూ కబ్జాలకు అక్రమాలకు అడ్డుగా ఉన్నాడని పథకంప్రకారం జడ్పీవైస్‌చైర్‌పర్సన్ భర్త గిరబోయిన అంజయ్యను అదేవిధంగా కృష్ణయ్య కుటుంబం ఆరోపిస్తున్న ఇతర అధికార పార్టీ



నాయకులపై హత్య, కుట్రనేరం కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని సీపీఎం జనగామ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. దోషులకు కఠినంగా శిక్షపడేంత వరకు ప్రతిపక్షాలను, సంఘాలనుసంస్థలను కలుపుకుని సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బోడ నరేందర్, బచ్చన్నపేట సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, నరేష్, నరసింహులు, దూసరి నాగరాజు, దడిగ సందీప్, అజ్మీర సురేష్‌నాయక్ పాల్గొన్నారు.


**-పాలకుర్తిలో..**

బచ్చన్నపేట మండలంలో రిటైర్డు ఎంపీడీవో నల్లరామకృష్ణయ్య హత్యఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలోని చిన్నరాంచర్ల గ్రామంలో 174సర్వేనంబర్ ప్రభుత్వ భూమి వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు మాసంపల్లి నాగయ్య, సోమ అశోక్‌బాబు, ముస్కు ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**జనగామ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త :**

ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం జనగామ జిల్లాకేంద్రంలోని కొమ్మూరి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ, యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేకట్ కట్‌చేసి రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించి అనంతరం మాత శిశు కేంద్రం ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం వడ్లకొండ పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, యూత్‌కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, జనగామ జిల్లా డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, జనగామ పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, జిల్లా లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, మండల నాయకులు లింగాల నర్సిరెడ్డి, బొట్ల నర్సింగరావు మాట్లాడారు. కార్యక్రమంలో సతీష్, శ్రీనివాస్, మల్లేశ్, స్వామి, నోముల సోమయ్య, అనిల్, దాసరి క్రాంతి అర్షద్, రహమాన్, ప్రవీణ్, సత్యనారాయణ, బక్కప్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## హరితహారంతో అడవుల శాతం పెరిగింది



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 19 ప్రభాతవార్త :**

రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవంలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో హరితోత్సవం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, స్థానిక ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో అడవుల శాతం పెరిగిందన్నారు. అడవులు ఉంటేనే సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండుతాయని తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గంలో హరితహారం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. కావున ప్రతీ ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ప్రత్యేకాధికారి ఏపీఎం కవిత, సర్పంచ్ జక్కుల పరుశరాములు, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, ఎమ్మార్పీ సిబ్బంది గిరి, వార్డుసభ్యులు, కారోబార్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



**కొడకండ్ల, జూన్ 19 ప్రభాతవార్త :**

మండలకేంద్రానికి చెందిన వార్డుసభ్యుడు కీ.శే.లు పొడిశెట్టి వీరస్వామి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ చైర్మన్‌పేరం రాము, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిల్పూరు, జూన్ 19 ప్రభాతవార్త :**

మండలంలోని చిల్పూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95సంవత్సరంలో చదువుకున్నటువంటి విద్యార్థులు, నేటితో 28సంవత్సరాల తరువాత కలుసుకుని వారికి విద్య బోధించడం, ఉపాధ్యాయులను పిలిచుకుని వారికి సన్మానం చేసి వారి ఆశీర్వదాలు తీసుకుని వారి మధురమైన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జ్యోతి, రజిత, గట్టయ్య, సతీష్, రాజేంద్రప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఆధ్వర్యంలో హరితహారం

**చిల్పూర్, జూన్ 19 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం పరిధిలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ బెల్లం వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో హరితహారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయకుఆర్, కానిస్టేబుల్ వీరన్న, యాదగిరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని నిలదీసిన కూతురు..!

## - రచ్చకెక్కిన కుటుంబ ఆస్తి తగాదాలు

## - ముత్తిరెడ్డిపై మరోసారి కేసుపెట్టేందుకు సిద్ధమైన కుమార్తె



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డియాదగిరిరెడ్డి కుటుంబ ఆస్తి తగాదాలు మరోసారి రచ్చకెక్కిన సంఘటన సోమవారం జరిగింది. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని ఆయన కుమార్తె తుల్జా భవాని మరోసారి జనగామలో నిలదీశారు. కుటుంబ ఆస్తి తగాదాలు, భూపంచాయతీ విషయంలో రచ్చకెక్కింది. చేర్యాలకు సంబంధించిన ఓ భూమి పత్రాలపై తనను బెదిరించి సంతకాలు చేయించుకున్నారంటూ తుల్జా భవాని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వద్దకు చేరుకున్న తుల్జా భవాని జిల్లా అధికారులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు అందరి ఎదుటే తండ్రితో సంతకాల విషయంపై ప్రశ్నిస్తూ సంతకాల విషయంపై ఫోరెన్సిక్ రిపోర్టు కూడా వస్తుందని, తనకు తెలియకుండా తనపై భూమి ఎలా రిజిస్ట్రేషన్ చేశారంటూ మరో కేసు పెట్టేందుకు వెళుతున్నట్లు తండ్రికి కూతురు చెప్పడం గమనార్హం. ఇదిలా ఉండగా ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో అధికారులు జనగామ పట్టణ ప్రముఖులు సిబ్బంది ప్రజలు ముందే ఎమ్మెల్యేను తన కూతురు జనగామకు రాజునని చెప్పుకుంటావు కదా నాకు రిజిస్ట్రేషన్ చేసిన భూమి పేపర్లపై సంతకం ఎవరు పెట్టారో సమాధానం చెప్పు అనడంతో అధికారులు అందరూ తండ్రి కుమార్తె చర్చపట్ల వారు అవాక్కయ్యారు. ఇట్టి విషయంపై ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులు కావాలని తన కుమార్తెతో ఇలా చేయించారని తెలిపారు. తన కుమార్తెను బెదిరించింది అవాస్తవమని, జనగామ ప్రజలు దీనిని పట్టించుకోవద్దని తెలిపారు. ప్రజలకు ఎమ్మెల్యే అభివృద్ధి చేసిందే ముఖ్యమని ఆయన సూచించారు.

## కొడకండ్లలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**కొడకండ్ల, జూన్ 19 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం మండల, యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారీగా తరలివచ్చిన కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్, ధరావత్ రాజేష్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, మసురం రవీందర్, జంగిల్ జగన్నాథం, వలబోజు రమేష్, ధర్మారపు భిక్షపతి, ఐతరాజు, కాంగ్రెస్‌పార్టీ మండల, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ జయంతి వేడుకలు



**రఘునాథపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :**
జాతీయ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ జయంతి వేడుకల సందర్భంగా మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని కంచనపల్లి గ్రామంలో సైతం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర తనయుడు ఇమ్మానుయేల్ రాజు పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె మహేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి కొలిపాక మల్లేశ్, మండల యూత్ అధ్యక్షుడు పృథ్వి, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు, రఘునాథపల్లి ఎంపీటీసీ పేర్ని ఉషారవి, అల్లిబిల్లి కృష్ణ, జయరాములు, లోనే ఇందిరరవీందర్, కడారి రవి, లోనె సోమాజి, పురుషోత్తం, జానీ పాల్గొన్నారు.

## ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్‌నాయకులు



**లింగాలఘణపురం, జూన్ 19 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం ఎమ్మార్వోగా బదిలీపై వచ్చిన వినయలతను సోమవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వోను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగాలఘణపురం ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, నేలపోగుల ఎంపీటీసీ సాంస్కృతికసేన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య, కుందారం ఎంపీటీసీ మందపురం రజిత ఉపేందర్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బర్ల కుమార్, జీడికల్ గ్రామశాఖ అధ్యక్షులు మహేష్, కందగట్ల సుదర్శన్, చేరబుడినడ సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్సీ

**చిల్పూర్, జూన్ 19 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం కిష్టాజీగూడెం గ్రామానికిచెందిన దాసరి రాజు రూ.15వేలు, తోటి చేరాలుకు రూ.15వేలు గల సీఎం ఆర్ చెక్కులను సోమవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కార్యాలయంలో అందచేయడం జరిగింది. అయినా మాట్లాడుతూ నిరుపేదలకు అందించడం జరిగిందన్నారు. ఎక్కడ ఏ ప్రభుత్వం కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కృష్ణాజీగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల రాజయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త

## కాంగ్రెస్‌పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 19 ప్రభాతవార్త :**
కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకుడు, భారత్‌జోడో యాత్ర రథసారధి రాహుల్‌గాంధీ జన్మదినం పురస్కరించుకుని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి సింగపురం ఇందిరా దేశాల మేరకు మండల అధ్యక్షులు జులకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన డివిజన్‌కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్‌నాయకులు సింగపురం ఇమాన్యుయల్ రాజు పాల్గొని కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రతో దేశ ప్రజల్లో చైతన్యం కలిగిందని, కాంగ్రెస్‌పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలిపారు. అనంతరం స్థానిక ఉన్నత శ్రేణి ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ చేపూరి చిరంజీవి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మాజీ జడ్పీటీసీ గుర్రం యాదగిరి, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, మండల సీనియర్ నాయకులు మార్క శ్రీనివాస్, సింగపురం రాజు, ఏలియా, చింత జ్యోత్స్న, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, జీడి రామచంద్రం, గోవిందు రాజయ్య పాల్గొన్నారు.

## పాలకుర్తిలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**పాలకుర్తి, జూన్ 19 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు అవిశ్రాంతంగా రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర భారత ప్రజలకు భరోసాగా నిలిచిందని అన్నారు. నేడు ప్రజలు రాహుల్‌గాంధీవైపు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బమ్మెర గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం, నాయకులు చక్రాల రఘు, పెంటయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు మాదాసు హరీష్, బైకాని ఐలేష్‌యాదవ్, గాదెపాక భాస్కర్, లావుడ్య భాస్కర్‌నాయక్, గోనె మహేందర్‌రెడ్డి, కొండ శ్రీను, కడుదూరి ప్రభాకర్, కత్తుల రాజు, చంద్రయ్య, ఎల్లయ్య, గాదెపాక ఎల్లయ్య, సురేష్, కొమురయ్య, వేణు, మహేందర్, రమేష్‌నాయక్, రాజయ్య, సోమన్న, సంపత్, ఇస్తారి, మహేందర్, సోములు, శ్రీను పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా హరితోత్సవం కార్యక్రమం

భూపాలపల్లి, జూన్19, ప్రభాతవార్త

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటి ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ కార్యాలయం ముందు 36.5 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆక్యుపంచర్ పార్క్‌ను మంత్రి, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలసి ప్రారంభించారు. అనంతరం జయశంకర్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. మాజీ ఎంపి సీతారాం నాయక్, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, ఎస్పీ సురేందర్‌రెడ్డి, డిఎఫ్ఓ లావణ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, జడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, జూన్19, ప్రభాతవార్త



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం నాయకులు, కార్యకర్తలు వేడుకలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు, టీపీసీసీ మెంబర్ చల్లూరి మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, పిప్పాల రాజేందర్, ఉడుత మహేందర్, సహదేవ్, తోట రంజిత్, నగునూరి రజనీకాంత్, పొనగంటి శ్రీనివాస్, వెంకీయాదవ్, మహేష్, బొతు రమేష్, రాజు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం

భూపాలపల్లి, జూన్19, ప్రభాతవార్త




ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సిఐటియు, మహిళా సంఘం, గొర్రెల పెంపకం దారుల సంఘం, కేవిపిఎస్, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రంను ఆర్‌ఐకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, కోమల, లక్ష్మి, రజిత, శ్రావణ్, క్రాంతి, మల్లయ్య, రాజు, వెలిశెట్టి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

భూపాలపల్లి, జూన్19, ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇందు కోసం అందరూ విధిగా మొక్కలు నాటాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌లలో మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత అని, మొక్కలు నాటి సంరక్షించుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ శ్రీనివాసులు, ఆదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్‌లు పెద్దన్నకుమార్, రాజేశ్వర్‌రావు, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి పట్ల రెవిన్యూ అధికారుల నిరసన

భూపాలపల్లి, జూన్19, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కోసం కేటాయించిన స్థల పరిశీలనకు వెళ్లిన తహసీల్దార్ ఇమ్మానియల్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్, తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు టి శ్రీనివాసరావు, కార్యదర్శి ఎండి ఇక్బాల్, ఏవో మహేష్‌బాబు, కోశాధికారి ఎంఎ రజాక్, వాజిద్ అలీ, మురళీధర్, శ్రీనివాస్, హరినాథ్, భాస్కర్, అనిల్, తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు సామ్యూల్ 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యాదినోత్సవాన్ని విజయవంతం చేయండి

### -జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్

టేకుమట్ల, జూన్ 19, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల రెండవ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల కస్తూర్బ గాంధీ బాలిక విద్యాలయంలో (నేడు) 20.06.2023 మంగళవారం ఉతయం 10 గంటలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడతాయని అట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. రాంకుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుండి విద్యాశాఖలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల నివేదిక సమర్పించడం, ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు, సీఆర్పీలకు, ఐఇఆర్పిలకు, పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేయునట్లు డీఈఓ రాంకుమార్ తెలిపారు. వీటితో పాటుగా జిల్లా స్థాయి కృత్యమేళా, సంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించబడును, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు విద్యాభిమానులు, పుర ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా వారు కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రాయపర్తి, జూన్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూగులోత్ యాకుబ్, వెంకన్న, రామా నాయమక్, సీతు, యాక నారాయణ, చిర్ర వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ సాధనకు కదలాలి

భూపాలపల్లిరూరల్, జూన్19, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఊరూరా కదలాలని ఎంఆర్‌పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి మండలంలోని పుల్లూరిరామయ్యపల్లి గ్రామంలో సోమవారం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి గ్రామ కమిటీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకుల కన్నులు తెరిపించే విధంగా హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మందితో మాదిగ జాతి ప్రభంజనం చూపెడతామని, ఉద్యమం కీలక దశకు చేరుకున్న నేపద్యంలో గ్రామాలను దండోరోద్యమ కేంద్రాలుగా మార్చి జాతి శక్తిని చాటుకోవాలని అన్నారు. పాలకులకు రిజర్వేషన్‌ల విషయంలో చిత్తశుద్ది లేనందున



జాప్యం జరుగుతుందని, తెలంగాణలో అత్యధిక శాతం మాదిగలు ఉన్నందున రాజకీయ సత్తా చాటే అవకాశం ఉందన్నారు. పోరాటంలో వీరులుగా ముందుకు సాగుతున్న మాదిగ బిడ్డలు రాజకీయ శక్తులుగా ఎదగడానికి చైతన్యం పెంచుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ అన్యాయం చేస్తుంటే ఇతర రాజకీయ పక్షాలు మౌనం వహిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల కన్వీనర్ అంతడుపుల సురేష్, పట్టణ కన్వీనర్ దోర్నాల రాజేందర్, భరత్ అనిల్, గోసిగంటి సాగర్, పాముకుంట్ల భద్రయ్య, సారయ్య, రమేష్, పవన్, రాజు, సురేష్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



*మహబూబాబాద్, జూన్19, (ప్రభాతవార్త)*

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన తెలంగాణ హరితోత్సవంలో హెడ్‌క్వార్టర్స్, గెస్ట్‌హౌజ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. బావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వారి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. భావితరాల వారికి స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు గాను ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం తమవంతు బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పి చెన్నయ్య, ఆర్‌ఐలు నర్సయ్య, లాల్‌బాబు, పూర్ణచందర్, సురేష్, సిఐలు బాలాజీ, వరప్రసాద్, రవికుమార్, శ్రీనివాస్, ఫనిధర్, సతీష్, ఎస్సైలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### -సర్పంచ్ కుమారుడి ఆగడాలపై తండావాసుల ఆగ్రహం



*మరిపెడ, జూన్19, (ప్రభాతవార్త)*

గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్న సర్పంచ్ కుమారుడిపై చర్యలు తీసుకోవాలని తండావాసులు గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసి రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్ నిలిపి నిరసన తెలిపిన సంఘటన మండలంలోని మూలమర్రితండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. తండావాసులు తెలిపిన కథనం ప్రకారం.. మూలమర్రి తండా సర్పంచ్ జిగిని కుమారుడు భరత్‌కుమార్ తండాలో సీసీ రోడ్లు వేయకుండా అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. తండాలో ఏ పని జరుగాలన్నా గ్రామపంచాయతీ తీర్మాణాలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. సిఎం కేసీఆర్ తండాలు అభివృద్ది చెందాలనే సంకల్పంతో 500జనాభా కలిగిన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అధిక నిధులు కేటాయిస్తున్న తరుణంలో భరత్‌కుమార్ లాంటి వాళ్ల కుట్రలు చేస్తుంటే తండా ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తూ ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారని, తండాకు చెందిన చెరువుల్లో చేపలను అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి తండా అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేజావత్ సక్రాం, భూక్య రఘు, మంచ, బాలాజీ, వాల్యా, వాసు, రాములు, శంకర్, నీల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు మహర్దశ-ఎమ్మెల్యే రెడ్యానాయక్

*మరిపెడ, జూన్19, (ప్రభాతవార్త)*

గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి చెందడానికి 500జనాభా కలిగిన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి జనాభా దమాషా ప్రకారం అధిక నిధులు కేటాయించడంతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయిపాలెం, గాలివారిగూడెం, పత్తిగుంట తండా, ధరావత్‌తండా, బొడతండాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటారు.



అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 9ఏళ్లలో రికార్డుస్థాయిలో 273కోట్ల మొక్కలు నాటామన్నారు. తెలంగాణలో హరితహారం పథకం ద్వారా 7.7శాతం పచ్చదనం పెరిగిందన్నారు. ప్రతిగ్రామంలో నర్సరీ, పల్లెప్రకృతివనం, బృహత్ పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. మొక్కలు నాటడం వలన మానవాళికి ఎంతోగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధ రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, సర్పంచ్‌లు ఎ.రామయ్య, జినకమని ఇద్దయ్య, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, బిఆర్ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షులు నారెడ్డి కవిత, సుదర్శన్‌రెడ్డి, అప్పిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



*మహబూబాబాద్, జూన్19, (ప్రభాతవార్త)*

రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా డిసిసి అధ్యక్షులు భరత్‌చంద్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అప్పిరెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్‌నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళీనాయక్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళీనాయక్ మాట్లాడుతూ.. భారతదేశ ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం నుండి వచ్చిన రాహుల్‌గాంధీ రెండుసార్లు ప్రధానమంత్రి అవకాశం వచ్చిన తిరస్కరించిన మహనీయుడని కొనియాడారు. గాంధీ కుటుంబం మొత్తాన్ని దేశానికి అంకితం చేసిన ఘన చరిత్ర వారిదని అన్నారు. ప్రజల బాగోగులు తెలుసుకునేందుకు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని తద్వారా ప్రజలకు దగ్గరయ్యాడన్నారు. పార్టీకోసం ఆహర్నిశలు కృషిచేస్తూ అనునిత్యం ప్రజల గురించే ఆలోచిస్తాడన్నారు. బిజెపి, బిఆర్ఎస్ అరాచక దోపిడి పాలన నుండి విముక్తి కలగాలంటే కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, పట్టణ అధ్యక్షుడు పోతురాజు రాజు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు రజనికాంత్, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల్ల నారాయణ, యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, సాయితేజ, ఎస్టిసెల్ పట్టణ అధ్యక్షుడు నరేష్‌నాయక్, నాయకులు సంపంగి రామ్‌చందర్, బానోత్ రమేష్, సురేష్, రవీందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

----

## ఉపాధ్యాయులు, విద్యార్థుల ర్యాలీ

*కురవి, జూన్19, (ప్రభాతవార్త)*

సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్నిప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు.సర్పంచ్ హరితోత్సవ ర్యాలీ నిర్వహించి,పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సిహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

### 25న పెద్దమ్మతల్లి జాతర

**సీరోలు:** ఉప్పరిగూడెం గ్రామంలో ఈనెల 25న ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మతల్లి జాతరను నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ కాలం తిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చెత్తను తొలగించరూ..



*కురవి, జూన్19, (ప్రభాతవార్త)*

పేరుకుపోయిన చెత్తతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే చెత్తను తొలగించాలని 1వ వార్డు సభ్యులు అధికారులను వేడుకుంటున్నారు. గత కొన్ని రోజుల నుండి తమ ఇళ్ల ప్రక్కనే చెత్తను వేయడంతో దుర్వాసనతో ఇల్లలోఉండలేకపోతున్నామని చెత్తను తొలగించితమనునారోగ్యంపాలుకాకుండాకాపాడాలని కోరుతున్నారు.

### నేడు కవిసమ్మేళనం

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,:** నేడు నిర్వహించే విద్యాదినోత్సవంలో జిల్లా గ్రంథాలయ ప్రాంగాణంలో ఉదయం 11.30గంటలకు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతెలిపారు. కవులు,రచయితలు విజయవంతం చేయాలని కోరారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారం పెద్దచెరువులోకి సీతారామా జలాలను అందించాలి



*బయ్యారం జూన్ 19 (ప్రభాతవార్త):*

బయ్యారం మండలానికి సీతారామాప్రాజెక్టు జలాలను అందించాలని బయ్యారం పెద్దచెరువు కాల్వల శాశ్వతనిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు న్యూడెమోక్రసి పార్టీ అధ్వర్యంలో దర్నా చేపట్టారు.12వశతాబ్దంలో కాకతీయులచే నిర్మాంచబడిన బయ్యారం పెద్దచెరువు విషయంలో ఏ ప్రభుత్వం అదికారంలో ఉన్నా ఈచెరువు అభివృద్ధికోసం ఏలాంటి నిదులను కెటాయిం చలేదని తెలంగాణ వచ్చిన తర్వాత కూడా అదే వివక్షతకొనసాగుతున్నదని ఎన్‌డి నేతలు అరోపించారు.ప్రభుత్వం బయ్యారం చెరువులోకి సీతారామాప్రాజెక్టు జలాలను అందించడంతో కాల్వల మరమ్మత్తులు చేపట్టాని నినాదాలు చేశారు. తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు .ఈకార్యక్రమంలో ఎన్‌డి జిల్లాకార్యదర్శి గౌనిఐలయ్య, నాయకులు మోకాళ్ల మురళీ కృష్ణ ,మాధంశెట్టి నాగేశ్వరరావు, ననవపొమ్మయ్య, ఊకెవద్దు,బోనగిరిమధు ,తుడుంవీరభద్రం, బట్టుచైతన్య, బానోత్ నర్సింహా,మేకపోతుల నాగేశ్వరరావు,పాయం సమ్మయ్య,తొగరు కొమరయ్య,పూనెం చిన్నలింగన్న,సూరబాక రాంబాబు,అరెం కోటమ్మ,ధారావత్ వత్ మంగిలాల్,బండి ప్రభాకర్, గుండెబోయిన లింగమల్లు,మెంగు భగవాన్,కొదుమూరి వీరభద్రం, నాగేశ్వరరావు,చందా అరుణ,కుంజ నర్సమ్మ,నూతక్కిభూషన్‌రావు,చెరువు ఆయకట్టురైతులు యార్లగడ్డ వెంటేశ్వరరావు,పారదగు నాగేశ్వరరావు,కొల్లి సూరయ్య,మల్లంపాటి బలరాం,కండెపునేని సుధాకర్,మాధవశెట్టి రామయ్య,బండి నర్సింహారావు,శీలం రఘుపతి,బలుసు వెంటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## విద్యా దినోత్సవంలో అందరు పాల్గొనాలి

*చిన్నగూడూరు, జూన్19, (ప్రభాతవార్త)*

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని జయ్యారం గ్రామ పాఠశాలలో నేడు నిర్వహించే విద్యాదినోత్సవంలో అందరు పాల్గొనాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్ళ తెజోస్వతరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలపెతానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. నేడు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం తదితర వసతులతోపాటు విశాలమైన క్రీడాప్రాంగాణాలు కూడా కల్పిస్తుందని తెలిపారు. వీటన్నింటిని ప్రజలకు తెలియజేసేందుకే విద్యాదినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ యూత్ క్విజ్‌కు రిజిస్ట్రేషన్

*కురవి, జూన్19, (ప్రభాతవార్త)*

డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ జాటోతు రాంచంద్రునాయక్, మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంల ఆదేశాల మేరకు జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రజినికాంత్ ఆధ్వర్యంలో మండలంలోని బలపాల గ్రామంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ నిర్వహించే క్విజ్‌పోటీల్లో యువతకు రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంత పోరాటం చేసిందో, దేశ మనుగడకు ఎంత కృషిచేసిందో, తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడానికి ఎంత త్యాగం చేసిందో యువతకు వివరించారు. అదేవిధంగా యువత క్విజ్‌లో పాల్గొని లాప్‌టాప్‌లు, స్కూటీలు, స్మార్ట్‌వాచ్‌లు, ఇయర్‌బడ్స్ తదితర వాటిని గెల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు చెరుకుపల్లి మోహన్‌కుమార్, బిసి నాయకులు కపిల్, రాయల ప్రశాంత్, వెంకన్న, లక్ష్మి, మాధవి, రమ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చ తెలంగాణే కేసిఆర్ లక్ష్యం : ఎంపిపి

నర్సింహులపేట, జూన్ 19,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రాన్ని హరితహార కార్యక్రమంతో ఆకుపచ్చ తెలంగాణగా మార్చడమే ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని జయపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా హరితహార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



హాజరై మాట్లాడుతూ౦...తెలంగాణ రాష్ట్రంలో బావితరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ గాలిని అందించేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ అంతరించి పోతున్న అడవులను పునరుద్దరణ చేస్తున్న మహానీయుడు కేసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందుల యాకయ్య, ఎంపిడిఓ సత్యనారాయణ౯ండ్డి,ఏపిఓ భూపాల్ రెడ్డి, ఎంపిఓ సోమ్లా నాయక్,గ్రామపెద్దలు సత్తిరెడ్డి,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుక



నెల్లికుదురు, జూన్ 19,ప్రభాతవార్త

రాహుల్‌గాంధీ జన్మదినం వేడుకను సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు జన్మదిన కేక్‌ను కట్‌చేయగా, పార్టీశ్రేణులు మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుల ఎచ్ మల్లేష్, మహిళా మండల అధ్యక్షురాలు రేష్మ మౌలాన, టిపిసిసి సోషల్ మీడియా ఇంచార్జీ రాజేష్, కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, నాయకులు నాగయ్య, రవి, కోంరెల్లీ, సాగర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి : ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకను మండల కేంద్రంలో కాంగ్రేస్‌పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన కేక్‌ను కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్, కురెల్లీ సతీష్, కొట్టం మహేందర్‌రెడ్డి, రిటైర్డు సైనికులు కాసాని కేశవరెడ్డి, తుమ్మనపల్లి సతీష్, బైరు శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి వెంటే నా ప్రయాణం

నర్సింహులపేట, జూన్ 19,ప్రభాతవార్త



తన ఒంట్లో ప్రాణం ఉన్నంత వరకు పొంగులేటి శీనన్నతోనే తన ప్రయాణం సాగుతుందని శీనన్న అభిమాని బానోతు ప్రభాస్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసిన శీనన్న ఎదుగుదలను ఓర్వలేక ముఖ్యమంత్రి కేసిఆర్ పార్టీకి దూరం చేశారన్నారు. రాబోవు రోజుల్లో శీనన్న ఏపార్టీలోకి చేరితే తాము అపార్టీని గెలిపించుకోవడానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, కుమార్, నర్సయ్య, ఉప్పలయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డు హైవే బాదితులకు నష్టపరిహారం అందించాలి



ఇనుగుర్తి, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలోని చిన్నముప్పారం, కోమటిపెల్లి మీదుగా వెళ్తున్న గ్రీన్‌ఫీల్డు హైవేలో భూములను కొల్పోతున్న బాదితులకు ఎకరాకి రూ. 50లక్షలు నష్టపరిహారం అందించాలని మండలంలోని అయా గ్రామాల రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆది చందు, కుమారస్వామి, చందర్‌రావు, చట్ట వెంకటేశ్వర్లు, కారుపోతుల శ్రీను, కావటి మల్లేషం, కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దారుకు వినతిపత్రం



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ మహమ్మద్ సలీంకు సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మున్నూరుకాపు సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పటేల్ సంజీవ్, మాదాసు రాజేందర్ పటేల్, ఆకుతోట మధూకర్ పటేల్, బొగ్గుల రాకేష్ పటేల్, తరుణ్ పటేల్, గణేష్ పటేల్, పంతంగి నాగరాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చెయ్యండి



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

సోమవారం ఏటూరు గ్రామపంచాయతీ సింగారం గ్రామంలో గ్రామకమిటీ అధ్యక్షులు గడ్డం నరేందర్ అధ్యక్షతన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సబ్బుల సమ్మయ్య ఆధ్వర్యేంలో గ్రామకమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ములుగు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు వాటి లక్ష్మాలు వివరించారు. ఆదివారం ములుగు ఎమ్మెల్యే సీతక్క ఏటూర్, సింగారం ప్రజలను కొంతమందిని కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలో చేరారు అన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పనిచేస్తుందని నాయకులు, కార్యకర్తలు పార్టీని వదిలి వలస వెళ్లవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూజరి సత్యనారాయణ, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మావూరి వెంకటయ్య, సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, ఆకుల నారాయణ, మంచాల లక్ష్మినారాయణ, పల్లా శ్రీను, బండి రవిందర్, సర్పంచ్ సిడ్డబోయిన సాగర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకు మృతి

ములుగు క్రైం, ప్రభాతవార్త :



ములుగు జిల్లా తాడ్వాయి పసరా మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తల్లి కొడుకు మృతిచెందారు. తాడ్వాయికి 8 కిలోమీటర్ల దూరంలో బైక్ రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు గుద్దుకోవడంతో తల్లి కొడుకు మృతిచెందారు. కన్నాయిగూడెం మండలం బట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కాని రమాదేవీ (అంగన్‌వాడీ టీచర్) ఆమె కొడుకు స్టివన్ ఇద్దరు అక్కడిక్కడే మృతిచెందారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశానికి తాడ్వాయి ఎస్సై చావళ్ళ వెంకటేశ్వరరావు వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# తొర్రూరు వార్త

## అసత్య ఆరోపనలు మానుకోవాలి



నెల్లికుదురు, జూన్ 19,ప్రభాతవార్త

కాంగ్రేస్ పార్టీ ఎదుగుదలను ఓర్వలేకనే మా నాయకులపై బిఅర్ఎస్ నాయకులు అసత్య ఆరోపనలు చేయడాన్ని మానుకోవాలని కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ నాయకులు తూళ్ళ ప్రణయ్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....మా నాయకులకు స్థిరాస్తులు తప్ప ఎక్కడ కబ్జాలకు పాల్పడలేదన్నారు. బిఅర్ఎస్ నాయకులు కాంగ్రేస్ నాయకులపై బురుదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిఅర్ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోపనలు ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎచ్ మల్లేషం, ఆకుల కోంరెల్లీ, ఎచ్ రవి, పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు రేష్మ, సతీష్, తవిశెట్టి రాఖేష్, పెరుమాండ్ల సాగర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్సిల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తుంది

నెల్లికుదురు(తొర్రూరు రూరల్), జూన్19, ప్రభాతవార్త



ఎస్సి కులాల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య అన్నారు. సోమవారం ఎస్సి కార్పొరేషన్‌లో ఎంపికైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సిలలోని పేద రైతులు వ్యవసాయ భూముల అభివృద్ధి, మైనర్ ఇరిగేషన్, విద్యుత్‌లైన్ల కనెక్షన్‌ల ఏర్పాటుకు కార్పొరేషన్ ద్వారా నేరుగా రుణాలు పొందవచ్చన్నారు. బ్యాంకుల సహకారంతో ట్రాక్టర్లు, సరుకు రవాణా కోసం నాలుగు చక్రవాల వాహనాలు, క్యాబ్‌లు, ఆటోలు, మినీ డైరీ కింద గేదెలు, ఆవుల కొనుగోలుకు కార్పొరేషన్ నుండి మంజూరి అవుతాయన్నారు. అర్హులైన వారందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు దొంగరి శంకర్, జైసింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నెల్లికుదురు(తొర్రూరు రూరల్), జూన్19, ప్రభాతవార్త



రజకసంఘం నూతన కమిటీని సోమవారం డివిజన్‌కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ నూతన అధ్యక్షునిగా లొంక శ్రీకాంత్, ఉపాధ్యక్షునిగా చింతల మధుకర్, ప్రధాన కార్యదర్శిగా సట్ల చంటి, కోశాధికారిగా చింతల సందీప్, సహాయ కార్యదర్శులుగా లొంక యాకయ్య, చింతల వెంకన్న, ప్రచార కార్యదర్శిగా పైండ్ల మనోజ్, మడిపెద్ది ప్రవీణ్, గౌరవ సలహాదారులుగా పైండ్ల వెంకటమ్మ, మడిపెద్ది రాజమౌళిలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. సామాజికంగా, ఆర్ధికంగా వెనుకవాటుతనాన్ని అనుభవిస్తున్న రజకులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బిసి రుణాల మంజూరిలో రజకులకు పెద్దపీట వేయాలన్నారు. ప్రత్యేక రజక కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటుపడాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సత్తయ్య, వెంకటేష్, కొమురయ్య, వెంకన్న, ఉప్పలయ్య, ఉపేందర్, సంపత్, రాజు, సోమన్న, యాకయ్య, కార్తీక్, సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్రంలో దోపిడి అంతం

### మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్

గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పాలనతోనే రాష్ట్రంలో కొనసాగుతున్న దోపిడి అంతమవుతుందని కేంద్ర మాజీ మ ంత్రి, కాం గ్రెస్‌నేత పోరిక బలరాంనాయక్ అన్నారు. గూడూరులో సోమవారం ఆయన పర్యటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పథకాల పేరుతో బిఆర్‌ఎస్ పాలకులు దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలతో ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించారని, ఓఆర్‌ఆర్ పేరుతో భూముల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరుతో చేపట్టిన పనులు కొంతమేరకే చేసి ఎక్కడికక్కడ వదిలేయడంతో అనేక గ్రామాలలో నేటికీ పైపులైన్ పనులు జరగలేదన్నారు. మహబూబాబాద్ జిల్లాలో సర్కారు దవాఖానాల దుస్థితిపై ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోలేని తీరును ప్రదర్శిస్తున్నారని, ఫలితంగా ఆసుపత్రుల్లో సరైన సంఖ్యలో వైద్యులు, సిబ్బంది, మందులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేస్తుందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేస్తామని, అధికారంలోకి రాగానే సిఎం పెట్టే తొలిసంతకం ఈ ఫైల్‌పైనే అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనపై ప్రజలు ఆలోచించాలని, బిఆర్‌ఎస్‌ను తరిమి కొట్టాలని బలరాంనాయక్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కత్తి స్వామి, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎండి యాకుబ్‌పాషా, అమరేందం రెడ్డి, ఎలికట్టె వెంకన్న, కందిక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**రాహుల్ జన్మదిన వేడుక:**

కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ జాతీయ నేత రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకను సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్ కూడా పాలుపంచుకోగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పరస్పరం కేక్‌లు తినిపించుకుంటూ రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధు లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ:**

గూడూరు మండలంలో సోమవారం పర్యటించిన బలరాంనాయక్ పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. పట్టంలోని చంద్రుగూడెంలో ఇటీవల మృతి చెందిన పుట్ట కొమురయ్య, గూడూరులో రెండు రోజుల క్రితం మృతి చెందిన వేముల పద్మ మృతి చెందగా వారి గృహాలకు వెళ్లిన బలరాంనాయక్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంది




గంగారం, జూన్ 19, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని ములుగు ఎమ్మెల్యే, ఏఐసిసి మహిళా కార్యదర్శి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. మండలంలోని మర్రిగూడెం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో సీతక్క పాల్గొని మాట్లాడారు. సమ్మేళనంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త, నాయకుడి నుండి ఆయా ప్రాంతాల సమస్యలపై వినతిపత్రాలు సేకరించారు. కొన్ని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ సభ్యులకు వాలీబాల్ కిట్స్ పంపిణీ చేసారు. అదేవిధంగా ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకను కూడా ఇక్కడ నిర్వహించారు. ఎమ్మెల్యే సీతక్క కేక్ కట్ చేయగా నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. బిజెపి నుండి కాంగ్రెస్‌పార్టీలో చేరిన బూర్క శ్రీరాములుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పీటిసి ఈసంరమ, పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి మూడిగ వీరభద్ర, సర్పంచ్‌లు సాంబయ్య, సారలక్ష్మికాంతారావు, చింత సారక్క, రాదారపు కొమురయ్య, పురుషోత్తం, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే పనివారైన వేళ..

### ఎర్రటెండలో పుస్తకాల మోత

గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ ప్ర క్రియలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులే పనివారుగా మారిపోయారు. మండుటెండలో పుస్తకాలు వాహనాల్లో లోడ్ చేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గూడూరు మండలంలోని హైస్కూల్స్‌తో సహా మొత్తం 96 ప్రభుత్వ పాఠశాలలకు 16465 పాఠ్య పుస్తకాలతో పాటు మరో 16వేల నోట్‌బుక్స్ కూడా వచ్చాయి. వాటి పంపిణీని స్థానిక విద్యావనరుల కేంద్రం నుండి సోమవారం ప్రారంభించారు. తొలుత మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మార్సీకి చేరుకొని వారు సమకూర్చుకున్న వాహనాల్లో వాటిని లోడ్ చేసుకొని వెళ్లారు. సంబంధిత సిఆర్పీలు పాఠ్యపుస్తకాలను పాఠశాలల వారీగా అందజేయగా మండుటెండలో విద్యార్థులు వాటిని వాహనాల్లోకి ఎక్కించారు. పుస్తకాల తరలింపులో విద్యార్థులను భాగస్వాములను చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## కాంగ్రెస్ మేనిఫెస్టోపై మురళీనాయక్ ప్రచారం

గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఎన్నికల హామీతో జారీ చేసిన మెనిఫెస్టోపై కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ ప్రజల ముందు ఉంచే కార్యక్రమంలో భాగంగా సోమవారం గూడూరు మండలంలో పర్యటించారు. ఈమేరకు మండలంలో మట్టెవాడ గ్రామాన్ని సందర్శించిన మురళీనాయక్ ఆ గ్రామ శివారులో ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు పంట రుణాల మాఫీతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తుందన్నారు. నేటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం తమ కార ్యకర్తలకే ఎక్కువగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నదని, తమ ప్రభుత్వం వస్తే పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుస్తుందన్నారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రజా వ్యతిరేక పాలనను తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకన్న, ఆర్రెం వీరస్వామి, నాగయ్య, సమ్మయ్య, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ టాప్‌ర్యాంకర్‌కు సన్మానం

గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త



మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన విద్యార్థి జాటోతు శశివర్ధన్ జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో ఆల్ ఇండియా స్థాయి ఎస్టీ క్యాటగిరీలో 26 వ ర్యాంకు సాధించగా ఆ విద్యార్థిని 'ఒక్కరు మారిన చాలు' ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోపినాథ్ మాట్లాడుతూ శశివర్ధన్‌ను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన విద్యార్థులు పోటీ తత్వంతో పోటీ పరీక్షలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోతు లక్ష్మణ్, నూనావత్ వీరన్న, జాటోత్ వివేకానంద, ప్రశాంత్, తరుణ్ పాల్గొన్నారు.

## రోడ్డుపై ప్రత్యక్షమైన అడవిదున్న

గంగారం, జూన్ 19, ప్రభాతవార్త



అడవిలో ఉండాల్సిన వన్యప్రాణి రోడ్డుపైకి చేరి సందడి చేసింది. ఈ దృశ్యం గంగారం మండలంలోని దుబ్బగూడెం సమీపంలోని అటవీప్రాంతంలో గల రహదారిపై సోమవారం కనిపించింది. నడి రోడ్డుపై నిలిచిన వన్యప్రాణిని ఆ మార్గంలో వెళ్లేవారు ఆసక్తిగా తిలకించారు. మండలంలోని దుబ్బగూడెం నుండి పసర వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిపై సోమవారం ఓ అడవిదున్న ప్రత్యక్షం కావడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులకు కొద్దిసేపు బ్రేక్ పడింది. అటవీ ప్రాంతంలో అన్ని వైపులకు సంచరించే వన్య ప్రాణులు ఒకవైపు నుండి మరోచోటికి వెళ్లే క్రమంలో మధ్యలోని రోడ్డు దాటి వెళ్లడం సాధారణంగా కనిపిస్తుంటుంది. ఇందులో భాగంగానే సోమవారం కూడా ఈ వన్యప్రాణి వాహనదారులకు దర్శనమిచ్చింది.

## తెలంగాణాకు మణిహారం హరితహారం

కేసముద్రం, జూన్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం తెలంగాణాకు మణిహారంగా మారిందని ఎంపిపి ఓలం చంద్రమోహన్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని అమీనాపురం గ్రామంలో నిర్వహించిన హరిత దినోత్స వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాతావరణ సమతుల్యతకు అడవుల ఆవశ్యకతను గుర్తించిన సిఎం కెసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని తొమ్మిదేళ్లుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తువస్తున్నారన్నారు. దీని వల్ల గ్రామ, పట్టణ ప్రాంతాల్లో విరిగి చెట్లు పెరగడమే కాకుండా అడువుల పునరుద్ధరణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్‌రావు, సర్పంచ్ రాజమణి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని కల్వల గ్రామంలో కూడా సర్పంచ్ గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హరితోత్స వంలో పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మండుటెండలో.. చెట్టు నీడలో..

గంగారం, జూన్ 19, ప్రభాతవార్త



భానుడి ప్రతాపానికి మూగజీవాలు తల్లడిల్లుతున్నాయి. మండుతున్న ఎండలకు తోడు వడగాడ్పుల ప్రభావం ఎక్కువగా ఉండడంతో వేడి వాతావరణం భరించలేకుండా ఉంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎర్రటెండలో మేత కోసం వెళ్లే మూగ జీవాలు నీడ కోసం, నీళ్ల కోసం వెతుక్కుంటున్నాయి. ఊరి బయట వ్యవసాయభూములు, బహిరంగ ప్రదేశాల్లో మేతకోసం వెళుతున్న పశువులు మధ్యాహ్నం వేళ ఎండి వేడిమి తట్టుకోలేక ఎక్కడ నీడ దొరికితే అక్కడికి చేరుతున్నాయి. ఉదయం 10 గంటలకే తట్టుకోలేని ఎండ మండిపోతుండడంతో మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామ శివారులోని ఓ పెద్ద చెట్టు నీడన పశువులన్నీ చేరి సేద తీరుతున్న దృశ్యం 'ప్రభాతవార్త' కంట పడింది. వేసవి తాపం ఏ విధంగా ఉందో ఈ దృశ్యం చూస్తే తెలిసిపోతుంది.

# ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే హరితహారం లక్ష్యం

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, జూన్ 19 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భావితరాలకు అందించేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంలో అటవీశాఖ నిర్వహించిన తెలంగాణ హరితోత్సవంలో సామూహికంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రాధాన్యత పథకాల్లో తెలంగాణకు హరితహారం ఒకటని మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది అని ఆయన చెప్పారు. ఇలా ఆలోచించడంతోపాటు ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. పెద్దఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. రాష్ట్రంలో పచ్చదనం 7.70శాతం పెరిగిందని, 13లక్షల 44వేల ఎకరాల అటవీ పునరుద్ధరణ, 1లక్షా 40వేల ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేశామని చెప్పారు. 24కోట్ల 53లక్షల మొక్కలు నాటడం జరిగిందని ఆయన అన్నారు. జనగామ జిల్లాలో 2016నుంచి ఇప్పటివరకు 4కోట్ల 20లక్షల 83వేల మొక్కలు నాటడం జరిగిందని, జనగామ జిల్లాలో 281గ్రామ పంచాయతీల యందు నర్సరీలను గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పెంచడం జరుగుతున్నదన్నారు. అటవీ, మున్సిపాలిటీ, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా మొత్తం 294నర్సరీలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 63లక్షల 31వేల మొక్కల పెంపకం జరుగుతున్నదని అన్నారు. 2018నుంచి ఇప్పటివరకు మొత్తం 2కోట్ల 9లక్షల 98వేల మొక్కల పెంపకం జరిగిందన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జనగామ జిల్లాలో వివిధ శాఖల ద్వారా 34వేల మొక్కలు నాటడం జరుగుతుందని, 2023వ సంవత్సరం జనగామ జిల్లా వ్యాప్తంగా 28లక్షల 46వేల మొక్కలు నాటే లక్ష్యంగా ఉందని ఆయన వివరించారు. అనంతరం కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆలోచన విధానం ద్వారా రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చేందుకు పనిచేయాలని సూచించారు. జిల్లాలో అటవీశాతం పెంచేందుకు పల్లెప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలలో రెండుకోట్ల మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉన్నామని, నాటిన మొక్కలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తద్వారా వర్షాలు అధికంగా పడి అందరికి ఉపయోగకరంగా ఉంటుందని, ఈ హరితోత్సవం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలోజడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జల్లా అటవీశాఖ అధికారి వసంత, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో రంగాచారి, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఉత్తమ మున్సిపాలిటీగా మహబూబాబాద్

**మహబూబాబాద్, జూన్19, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవసారి మహబూబాబాద్ మున్సిపాలిటి ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపికైంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలోజరిగిన హరితోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణిలు అందుకున్నారు. రాష్ట్రప్రభుత్వం వివిధ జిల్లాల నుండి పచ్చదనం మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర పోషించిన మున్సిపాలిటీలను ఉత్తమ మున్సిపాలిటీలుగా ప్రకటించడంలో మహబూబాబాద్‌ను ఎంపిక చేయడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కృషిచేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్, అధికారులకు, సిబ్బందికి, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, ఎఈ సురేష్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి తదితరులు ఉన్నారు.




# ఓటరు జాబితా పరిశీలన పటిష్టంగా ఉండాలి

**మహబూబాబాద్, జూన్19, ప్రభాతవార్త**



ఓటరు జాబితా పరిశీలనలో వాస్తవాలను పరిగణలోకి తీసుకొని పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం ఐడిఒసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ లోపు పూర్తిచేయాలన్నారు. ఒక ఇంటిలో ఆరుగురు ఓటర్లు ఉంటే తప్పనిసరిగా పరిశీలన చేపట్టాలన్నారు. 18సంవత్సరాలు నిండిన పిడబ్ల్యుడి ఓటర్లను ఫామ్ 8 ద్వారా గుర్తించాలన్నారు. ఓటర్ జాబితాలో మృతిచెందిన ఓటర్లను ధృవీకరణ పత్రాల ఆధారంగానే తొలగించాలని, వలసవెళ్లిన వారిలో శాశ్వతంగా వెళ్లిపోయిన వారిని మాత్రమే గుర్తించి తొలగించాలన్నారు. జిల్లాలోని అన్ని జిపిలలో పోలింగ్ కేంద్రాలు తప్పనిసరిగా ఉండాలని రెండు కిలోమీటర్లకు పైగా దూరం ఉన్న కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా మొదటి అంతస్తులో ఉండకుండా చూడాలన్నారు. అద్దె ఇళ్లలో ఉన్న గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయరాదన్నారు. ప్రతి మండలం పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ తప్పనిసరిగా రూపొందించి అందజేయాలన్నారు. టోల్‌ఫ్రీ నెంబర్ 08719-241950, 18005991950 నెంబర్‌లకు ఫోన్ చేసి సమస్యలను తెలుపాలన్నారు. ఈ సమీక్షసమావేశంలో ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, 18మండలాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం తహశీల్దారు రాఘవరెడ్డి, సిబ్బంది రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ప్రత్యక్షమైన అడవిదున్న



**గంగారం, జూన్ 19, ప్రభాతవార్త**

అడవిలో ఉండాల్సిన వన్యప్రాణి రోడ్డుపైకి చేరి సందడి చేసింది. ఈ దృశ్యం గంగారం మండలంలోని దుబ్బగూడెం సమీపంలోని అటవీప్రాంతంలో గల రహదారిపై సోమవారం కనిపించింది. నడి రోడ్డుపై నిలిచిన వన్యప్రాణిని ఆ మార్గంలో వెళ్లేవారు ఆసక్తిగా తిలకించారు. మండలంలోని దుబ్బగూడెం నుండి పసర వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిపై సోమవారం ఓ అడవిదున్న ప్రత్యక్షం కావడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులకు కొద్దిసేపు బ్రేక్ పడింది. అటవీ ప్రాంతంలో అన్ని వైపులకు సంచరించే వన్య ప్రాణులు ఒకచోటు నుండి మరోచోటికి వెళ్లే క్రమంలో మధ్యంలోని రోడ్లు దాటి వెళ్లడం సాధారణంగా కనిపిస్తుంటుంది. ఇందులో భాగంగానే సోమవారం కూడా ఈ వన్యప్రాణి వాహనదారులకు దర్శనమిచ్చింది.

# రైతులకు కుచ్చుటోపి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు.ఎల్లప్పుడు అందుబాటులో ఉండటంతో రైతులు అదే నమ్మకంతో వ్యాపారితో లావాదేవీలు కొనసాగించారు. ఇదే క్రమంలో సదరు వ్యాపారి సుమారు వారం రోజులుగా పత్తా లేకుండా పోయినట్లు తెలుస్తుంది. దీంతో బాధిత రైతులు ఆందోళన చేస్తున్నారు. అట్టి వ్యాపారి మండలంలోని ఒక్క ఖాదర్‌పేట గ్రామంలోనే ఎక్కువ మొత్తంలో ధాన్యం వ్యాపారం చేసినట్లు రైతులు పేర్కొన్నారు. విరివిగా మొక్కజొన్న, వరి ధాన్యాన్ని విక్రయించే వారంటున్నారు. కేవలం ఖాదర్‌పేట గ్రామంలోనే 50మందికి పైగా బాధిత రైతులు ఉంటారంటున్నారు. వీరి వద్ద నుండే సుమారు 2 కోట్లకు పైగా ధాన్యం వ్యాపారం జరిగిందంటున్నారు. విక్రయించడమే కాక మరికొంత మంది రైతులు వ్యాపారిపై నమ్మకంతో అప్పులు ఇచ్చిన వారు సైతం ఉన్నారంటున్నారు. ఖాదర్‌పేటతో పాటు గొల్లపల్లి, సూర్యపేటతండా, గొల్లబామతండా అమీనాబాద్, జల్లి ఎల్లాయిగూడెం గ్రామాల రైతులు సైతం ధాన్యం వ్యాపారం జరిగిందంటున్నారు.

## రైతుల పడిగాపులు...

గ్రామాలకు చెందిన బాధిత రైతులంతా నర్సంపేటకు వెళ్లగా ఇంటికి తాళం వేసి పత్తా లేకుండా పోవడంతో ఇంత మోసం చేశాడంటూ మంది పడుతున్నారు. తీరా ఖరీఫ్ సీజన్ పెట్టుబడి సమయంలో వ్యాపారి ఉన్న ఫలంగా ఉడాయించడంతో పంట సాగు ఎలా అంటూ తలలు పట్టుకుంటున్నారు. ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యం ఇలా వ్యాపారి సొమ్ము చేసుకొని చేతులు ఎత్తేయడంతో వారి కుటుంబాలు ఏం చేయాలో పాలుపోక కన్నీరు పెట్టుకుంటున్నారు. ఫోన్‌లో సైతం అందుబాటులో రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏదేమైనా రైతులంతా స్థానిక పోలీసులను ఆశ్రయించి వ్యాపారిపై చర్యలు తీసుకొని న్యాయం జరిగేలా చూడాలని వారు సమయత్తం అవుతున్నారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా

భూపాలపల్లి టౌన్, కాళేశ్వరం, మహదేవ్‌పూర్

జనగామ జిల్లా

జాఫర్‌ఘఢ్, స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల, దేవరుప్పల, నర్మెట, పాలకుర్తి రూరల్

మహబూబాబాద్ జిల్లా

తొర్రూరు టౌన్, దంతాలపల్లి, పెద్దవంగర

సంప్రదించాల్సిన చిరునామా

జె.వెంకటరత్నం

రీజినల్ మేనేజర్

సెల్: 8008003364